teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 374 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 18 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వాహనాల నంబర్ పేటపై టీఎస్‌కు బదులు టీజీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

### సీరియల్ నంబర్ 29 ఏ కింద టీఎస్ టీజీగా సవరణ




తెలంగాణ బ్యూరో, మే 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇటీవల కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వాహనాలపై టీఎస్కు బదులుగా టీజీ ఉండాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ప్రభుత్వ ప్రతిపాదనకు


మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలపై పార్టీల ఫోకస్

### రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ తో విడుదలకానున్న షెడ్యూల్

### నాయకుల హామీలతో సిద్ధమవుతున్న ఆశావాహులు

### ఎన్నికలకు ముందు బీసీ రిజర్వేషన్లపై స్పష్టత..?



**రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో అన్ని రాజకీయ పార్టీల దృష్టి స్థానిక సంస్థల ఎన్నికలపై కేంద్రీకృతం కానుంది. లోక్‌సభ ఎన్నికల అనంతరం స్థానిక సంస్థల సమరం ఉంటుందని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.**

తెలంగాణ బ్యూరో, మే 17 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక పార్టీ శ్రేణులను ఆకట్టుకునేందుకు అన్ని పార్టీల నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలిస్తామని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లోని నాయకులకు హామీలిచ్చారు. దీంతో పలువురు ఆశావహులు





# 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ

### 3నెలల్లో నాటుసారా ఆనవాళ్ల కనుమరుగుకు ఆదేశాలు

### ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం

**ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతోపాటు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ అన్నారు. తెలంగాణ అబ్కారీ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. తెలంగాణలో మళ్లీ నాటుసారా తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో తేలిందన్నారు. రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు బయటపడిందన్నారు.**

హైదరాబాద్, మే 17 (తీన్మార్ న్యూస్): ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు కలిసి మూడు నెలల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసార తయారీ విషయంలో ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందన్నారు. నాటుసారాతో పాటు ఎన్నికల సందర్భంగా చాల ప్రాంతాల్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లుగా తేలిందన్నారు. నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను

మిగతా 2 లో



## యాదాద్రి ప్లాంట్ల నిర్మాణ అక్రమాలపై విచారణ వేగవంతం

### ప్రజలు, నిపుణుల నుంచి వివరాలు, సూచనల సేకరణ

### ఇప్పటికే బీఆర్ఎస్ హయాంలోని సీఎండీలు, ఆఫీసర్లకు నోటీసులు

### వంద రోజుల్లో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చేలా చర్యలు

**చత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోళ్లు, యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ తన ఎంక్వైరీని స్పీడప్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో నిజనిర్ధారణ కోసం ప్రజాభిప్రాయ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. గురువారం నుంచి పది రోజుల్లో ఒప్పందాలకు సంబంధించిన వివరాలను రాతపూర్వకంగా సేకరించడానికి విద్యుత్ రంగ నిపుణులు, ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోనుంది. ఇందుకోసం బహిరంగ ప్రకటన విడుదల చేసింది.**

తెలంగాణ బ్యూరో, మే 17 (తీన్మార్ న్యూస్): చత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో పాటు, యాదాద్రి పవర్ ప్లాంట్ లోనూ కాంట్రాక్టులను నామినేషన్‌పై కేటాయించడం, కాలం చెల్లిన టెక్నాలజీని కొనుగోలు చేసి వినియోగించడం, బొగ్గు ఉత్పత్తి జరిగే చోట కాకుండా వందల కిలోమీటర్ల దూరంగా ఉన్న దామరచెర్లలో చేపట్టడం వంటి అంశాలపై విచారణ


మిగతా 2 లో

## కొత్త జిల్లాలపై ఆసక్తికర చర్చలు

### జిల్లాల పునర్వ్యవస్థీకరణ అశాస్త్రీయమంటూ భావిస్తోన్న సర్కార్

### జిల్లాల ప్రక్రియను పున:పరిశీలించే యోచనలో ప్రభుత్వం

**కొత్త జిల్లాలపై మళ్లీ ఆసక్తికర చర్చ మొదలైంది. 2016 అక్టోబర్11న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కొత్త జిల్లాల ప్రక్రియ అశాస్త్రీయంగా జరిగిందని, ప్రజాభిప్రాయం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టలేదని కాంగ్రెస్ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ప్రక్రియను పున: పరిశీలిస్తామని, దీని కోసం ప్రత్యేకంగా కమిటీ వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో మళ్లీ కొత్త జిల్లాల గురించి భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి.**



తెలంగాణ బ్యూరో, మే 17 (తీన్మార్ న్యూస్): పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల విభజన చేశామని చెప్పిన గత బీఆర్ఎస్ సర్కార్ మండలాల సమస్యను గాలికి వదిలేసింది. భౌగోళిక సరిహద్దుల సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది. దీంతో ప్రజలు, అధికార యంత్రాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ

మిగతా 2 లో

## ప్రతీయేడు భూముల మార్కెట్ విలువ సవరణకు అడుగులు

### ధరల సవరణకు అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

### రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం పడే అవకాశం

తెలంగాణ బ్యూరో, మే 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతుంది. అటు పాలన విషయంలో ఇటు పథకాల విషయంలోనూ దూకుడు ప్రదర్శిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతుంది. అటు పాలన విషయంలో ఇటు



మిగతా 2 లో




## అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ప్రైవేట్ రంగం ప్రధాన పాత్ర

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూ ఢిల్లీ, మే 17 (తీన్మార్ న్యూస్): 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ప్రైవేట్ రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. న్యూఢిల్లీలో ట్రేడర్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీమతి సీతారామన్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ఒక అద్భుతమైన వృద్ధి కథ అని

## ఉద్యోగాల భర్తీపై టీఎస్పీఎస్సీ ఫోకస్

### గ్రూప్-4 అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై కీలక ప్రకటన

### ఎంపిక లిస్టును వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వెల్లడి




హైదరాబాద్, మే 17 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంతో టీఎస్పీఎస్సీ ఉద్యోగాల భర్తీపై ఫోకస్ చేసింది. ఈక్రమంలో గ్రూప్-4 అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై కీలక ప్రకటన చేసింది. 2024 ఫిబ్రవరి 9న ర్యాంకుల లిస్టు రిలీజ్ చేయగా జనరల్ అభ్యర్థులను 1:3, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 చొప్పున ఎంపిక చేసి లిస్టును వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని తెలిపింది. అభ్యర్థులు ఈడబ్ల్యూఎస్, కమ్యూనిటీ, నాన్ క్రిమిలేయర్ %ు% స్టడీ సర్టిఫికేట్స్ (క్లాస్ 1 నుంచి ఏడు వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించి డాక్యుమెంట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపింది. వెరిఫికేషన్ సమయంలో వీటిలో ఏ ఒక్క డాక్యుమెంట్ సమర్పించకపోయినా అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది.




## మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మెట్రోకు ఇబ్బందులు

### ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇలాంటి హామీలు

### ఉచిత ప్రయాణంపై మోదీ అసహనం వ్యక్తం

న్యూ ఢిల్లీ, మే 17 (తీన్మార్ న్యూస్): దేశంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోన్న విషయం తెలిసిందే. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో ప్రస్తుతం ఈ పథకం కొనసాగుతోంది. అయితే, ఈ స్కీమ్‌పై ప్రధాని నరేంద్ర మోడీ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మెట్రోను ఇబ్బందుల్లో పడేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో దాదాపు 50 శాతం మహిళా ప్రయాణికులను మెట్రో కోల్పోతోందని అన్నారు. ఇలా చేయడం వల్ల మెట్రో నిర్వహణ కష్టతరంగా మారుతుందని చెప్పారు. భవిష్యత్తులో మెట్రో నిర్మాణం జరుగడం కూడా అసాధ్యంగా మారే అవకాశాలు కూడా ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇదంతా ఎవరూ ఆలోచించరు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇలాంటి హామీలు ఇస్తున్నారని అన్నారు. బస్సును ఫ్రీగా ఇచ్చి మెట్రోను ఖాళీ చేస్తే ఎలా నడుస్తుందని ప్రశ్నించారు.

## టీఎస్ పీజీఈసెట్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు

### జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు

హైదరాబాద్, మే 17 (తీన్మార్ న్యూస్): టీఎస్ పీజీఈసెట్-2024 రాత పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు కన్వీనర్ డాక్టర్ ఏ అరుణ కుమారి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు, టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో టీఎస్ పీజీఈసెట్ రాత పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. జూన్ 6 నుంచి 9వ తేదీ వరకు జరగాల్సిన పీజీఈసెట్ రాత పరీక్షలను జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఈ స్వల్ప మార్పును గమనించాలని కన్వీనర్ కోరారు.

## 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ



మొదటి పేజీ తరువాయి

తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా వేసవిలో బీర్లు స్టాక్ లేదనే వార్తలు వస్తున్నాయని, రికార్డుల ప్రకారం పరిశీలిస్తే గత సంవత్సరం కంటే ఎక్కువ బీరు నిల్వలు ఉన్నట్లు తేలిందన్నారు. మద్యం దుకాణాల్లో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణపై ప్రత్యేక నిఘా పెంచి, దాడులు నిర్వహించి నాటుసారా తయారీని తుదముట్టించాలని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశించారు. ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలు రూపొందించుకొని కార్యాచరణ చేపట్టాలని అదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని రవాణా కాకుండా చర్యలు చేపట్టాలని, కల్తీ కల్లు తయారీకి వినియోగించే సిహెచ్, డైజోఫాం, ఆల్ఫాజోలమ్ లాంటి పదార్థాలను అరికట్టాలన్నారు. గంజాయి, నార్కోటిక్, ఇతర మత్తు మందుల తయారీ, దిగుమతి, అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. అవసరమైతే తెలంగాణలోని పలు జిల్లాల్లో పోలీసుల సహకారం తీసుకొని నాటుసారా తయారీపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు.

## ప్రతీయేడు భూముల మార్కెట్ విలువ సవరణకు అడుగులు

మొదటి పేజీ తరువాయి

పథకాల విషయంలోనూ దూకుడు ప్రదర్శిస్తోంది.

**ఏడాదికి ఒకసారి సవరించాలి**

నిబంధనల ప్రకారం ఏడాదికి ఒకసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుందని ఆ క్రమంలో ధరల సవరణకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర రాబడి పెంపుతో పాటు స్థిరాస్థి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని సీఎం రేవంత్ తెలిపారు. స్టాంప్ డ్యూటీ తగ్గించడమా లేక పెంచడమా అన్న విషయంలో ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యాయనం చేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లకు ధరలను సవరించాల్సిన ప్రాంతాలను గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శాస్త్రీయంగా, రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ నిబంధనల ప్రకారం ధరల సవరణను పాటించాలని తెలిపారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు భూముల మార్కెట్ ధరలను సవరించాలని రేవంత్ రెడ్డి సూచించారు.

**ఉద్యోగుల కొరత ఉండొద్దు**

మరోవైపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న కార్యాలయాల కోసం అధునాతన మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని తెలిపారు. మరోవైపు సామాన్యులకు ఇసుక కొరత రాకుండా అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం పడే అవకాశం**

సీఎం రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయంపై రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం పడే అవకాశం ఉంది. భూముల మార్కెట్ విలువ సవరణపై తీసుకునే నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగం మరింత పుంజుకోవటామా, మళ్లీ పడిపోవటామా అనేది ఆధారపడి ఉంది. అయితే రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చిన వ్యక్తే కాబట్టి ఆ రంగంపై పూర్తి అవగాహన ఉ ండటంతో ఎలాంటి చర్యలు తీసుకుంటే ఏమవుతుందన్నది పూర్తి పట్టు ఉండే అవకాశం ఉ ంది. దీంతో రియల్టర్లందరూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయంపై ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

## స్థానిక ఎన్నికలే ముదిరాజ్ ల లక్ష్యం

### రిజర్వేషన్ హామీనీ పరిష్కరించకుంటే ఉద్యమాలు

### మెపా రాష్ట్ర కమిటీ డిమాండ్



హనుమకొండ, మే 17 (తీన్మార్ న్యూస్)::ముదిరాజ్ లకు ఇచ్చిన మాట ప్రకారం ఈ స్థానిక ఎన్నికల లోపే రిజర్వేషన్ హామీని నిలబెట్టుకోవాలనీ లేకుంటే ఐక్య ఉద్యమాలు చేస్తాం అని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, అధ్యక్షులు డా. బోయినీ జగన్ మోహన్ ముదిరాజ్ లు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ కుల గణన ను ఈ స్థానిక ఎన్నికల లోపే చేయాలని, అలా చేయడం మూలంగా బీసీలలో అధిక శాతం జనాభా ఉన్న ముదిరాజ్ లకు ఈ స్థానిక ఎన్నికల్లో లబ్ధి చేకూరే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రధాన సమాచార బొట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీడి నుండి బిసిఏ లోకి మార్చుకునే వెసులబాటు సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికే ఇచ్చిందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డా. బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ రిజర్వేషన్ అంశం పరిష్కారం కాకుంటే అన్ని ముదిరాజ్ సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. సంజీవన్ కుమార్, గౌరవ అధ్యక్షులు డా.జగన్ మోహన్ ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు, సింగారపు రామ కృష్ణ,దండు చిరంజీవి లు పాల్గొని ప్రసంగించారు.

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పోటీనుండి తొలిగించాలంటూ డిమాండ్

### మల్లన్న పోటీ రద్దుకు బక్క జడ్సన్ నిరాహార దీక్ష

### ఎన్నికల కోడ్ ఉల్లంగించాడంటూ ఈసీకి పిర్యాదు



ఖమ్మం, మే 17 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా అభ్యర్థులు ఆచి తూచి వ్యవహరిస్తూ కోడ్ కు అనుగుణంగా ప్రవర్తించాల్సి ఉ ంటుంది. అంతే కాకుండా ప్రజలను వివిధ ప్రలోభాలు, శారీరకంగా కానీ.. మానసికంగా కానీ బెదిరింపులు, ఒత్తిడికి గురిచేసే విధంగా కానీ.. రీతిగా ప్రసంగించకూడదు. ప్రజలను బావోద్వేగపరిచే విధంగా మాట్లాడి ఓట్లు అడిగినా అది ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది. ఖమ్మం-వరంగల్- నల్గొండ పట్టభద్రుల ఎన్నికల బరిలో కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా, ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తీన్మార్ మల్లన్న ప్రసంగిస్తూ కోడ్ ను ఉల్లంగించే విధంగా.. నన్ను స్మశానానికి పంపుతారా.. శాసన మండలికి పంపుతారా.. అని వ్యాఖ్యానించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరియు సోషల్ మీడియాలో దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తాజాగా పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ దీనిపై స్పందించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఆయన నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో నన్ను స్మశానానికి పంపుతారా.. శాసన మండలికి పంపుతారా.. అని తీన్మార్ మల్లన్న గ్రాడ్యుయేట్స్‌ను బ్లాక్ మెయిల్ చేశారని బక్క జడ్సన్ ఆరోపించారు. అందుకు తీన్మార్ మల్లన్నను ఎన్నికల పోటీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే ఎన్నికల అధికారికి, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని అందుకే నిరాహార దీక్ష చేపట్టానని బక్క జడ్సన్ తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై పార్టీల ఫోకస్

మొదటి పేజీ తరువాయి

సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటికే సన్నద్ధమవుతోంది. వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాల వారీగా రిజర్వేషన్ల వివరాలను పంచాయతీరాజ్‌శాఖ ద్వారా సేకరించింది. పోలింగు సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చింది. తాజాగా బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ఈఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తవ్వగా మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక (ఎంపీటీసీ, జడ్పీటీసీ) సభ్యుల పదవీ కాలం జులై 3న ముగియనుంది.




**ఎన్నికలకు ముందు బీసీ రిజర్వేషన్లపై స్పష్టత..?**

ఎన్నికల నిర్వహణకు ముందుగా బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావాల్సి ఉంది. జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తే బీసీ కమిషన్ రెండు మూడు నెలల వ్యవధిలో అభిప్రాయసేకరణ, ఇంటింటి సర్వే నిర్వహించి, నివేదికను సమర్పించే అవకాశం ఉంది. దానిని ప్రభుత్వం ఆమోదించి, రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియజేస్తుంది. దాని ఆధారంగా ఎన్నికలు జరిపే వీలుంది.

**షెడ్యూల్ విడుదలకు సిద్ధమవుతున్న సర్కార్**

ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూలును విడుదల చేస్తుంది. తెలంగాణలో 12,814 గ్రామ పంచాయతీలు, 88,682 వార్డులు, 620 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు(జడ్పీటీసీ), 6,473 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు(ఎంపీటీసీ) ఉన్నాయి. ఎన్నికల నిర్వహణకు భారీ ప్రక్రియ ఉంటుంది. గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు పార్టీరహితంగా నిర్వహిస్తారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తుతో జరుగుతాయి. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో ఎన్నికలు చేపట్టాలి. వార్డులు, గ్రామ పంచాయతీల ఎన్నికలు ఒకసారి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మ-రోసారి జరపాలి. ఉప సర్పంచులకు పరోక్ష ఎన్నికలుంటాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరిపిన తర్వాత ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ఉంది. మండల, జిల్లా పరిషత్‌లకు వచ్చే జులై 3వ తేదీ వరకు గడువు ఉండగా ఆలోపు ఎన్నికలు పూర్తి చేస్తే కొత్త సభ్యులు, పాలకవర్గాలు బాధ్యతలు చేపడతాయి. అప్పటిలోగా ఎన్నికలు జరగకపోతే మండల, జిల్లా పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించాల్సి ఉంటుంది.

## యాదాద్రి ప్లాంట్ల నిర్మాణ అక్రమాలపై విచారణ వేగవంతం

మొదటి పేజీ తరువాయి

చేపడుతున్నది. ఈ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు, విద్యుత్ రంగ నిపుణులు, సంస్థల నుంచి సూచనలు సేకరించాలని కమిషన్ నిర్ణయించింది. అలాంటి వారు బీఆర్‌కే భవన్‌లోని ఏడో ఫ్లోర్‌లోని కమిషన్ ఆఫీసుకు స్వయంగా కానీ, పోస్టు ద్వారా కానీ, ఈమెయిల్ ద్వారా కానీ పంపించాలని ప్రకటించింది. మౌఖికంగా కూడా తెలిపే అవకాశాన్ని విచారణ కమిషన్ కల్పించింది.

**చత్తీస్‌గఢ్ ఒప్పందం**

రాష్ట్రం ఏర్పడిన కొత్తలో నాటి బీఆర్‌ఎస్ సర్కారు చత్తీస్‌గఢ్ తో కరెంటు కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. ఎలాంటి ఓపెన్ టెండర్లు లేకుండానే రెండు రాష్ట్రాల మధ్య ఈ అగ్రిమెంట్ జరిగింది. యూనిట్ కు రూ.3.90కే కరెంటు సరఫరా అవుతుందని చెప్పినా కేవలం పవర్ జనరేషన్ ప్లాంట్ దగ్గరే రూ.3.90 రేటు అంటూ ఒప్పందంలో మెలిక పెట్టారు. ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్, ఫ్యుయల్ ఖర్చులు అన్నీ కలిపి అదనంగా రూ1.50 వరకు చార్జ్ చేసి ఒక యూనిట్ కరెంటును రూ.5.50కు కొన్నట్టు విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. అదే ఓపెన్ టెండర్లు పిలిచి ఉంటే మన రాష్ట్రం సరిహద్దు వరకు వచ్చి మరీ రూ.4 కే యూనిట్‌కరెంటు ఇచ్చే పరిస్థితి ఉ ండేదని అంటున్నారు. ట్రాన్స్ మిషన్ కోసం నేషనల్ కారిడార్ కిరాయి తీసుకోవడంతో సరఫరా పూర్తి స్థాయిలో రాకపోయినా లైన్‌కు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. ఏరోజుకు ఆ రోజు డిమాండ్ ను బట్టి యూనిట్‌కు రూ.6, రూ.7, రూ.10, రూ.20 వరకు చెల్లించి కరెంటు కొనుగోలు చేశారు. చత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం రాష్ట్రానికి గుదిబండగా మారనుందని అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఏటా రూ.వెయ్యి కోట్ల చొప్పున 12 ఏండ్ల అగ్రిమెంట్ టైమ్‌లో రూ.12 వేల కోట్ల అదనపు భారం పడనుందని అప్పట్లోనే విద్యుత్ రంగ నిపుణుడు రఘు ఈఆర్సీకి వివరించారు. కానీ, చత్తీస్ గఢ్ నుంచి చౌకగానే విద్యుత్ లభించనుందని, పీపీఏను ఆమోదించాలని నాటి బీఆర్‌ఎస్ సర్కారు ఈఆర్సీని కోరింది. అయితే గతేడాది రాష్ట్ర డిస్కంలు ఈఆర్సీకి ఇచ్చిన రిపోర్టులో రాష్ట్రానికి భారీగా నష్టం జరుగుతున్నదని అంగీకరించడం గమనార్హం.

**కరెంటు ఒప్పందం**

చత్తీస్‌గఢ్‌లోని మార్వా థర్మల్ పవర్ ప్లాంట్‌నుంచి 12 ఏండ్లపాటు కరెంటు కొనుగోలుకు తెలంగాణ డిస్కంలు, చత్తీస్‌గఢ్ కు చెందిన సీఎస్పీడీసీఎల్ మధ్య 2015 సెప్టెంబర్ 22న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ) జరిగింది. ఓపెన్ టెండర్లకు బదులుగా తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంల సమక్షంలో 2014 నవంబర్ 3న జరిగిన వె-ుమొరాండం ఆఫ్ అగ్రిమెంట్(ఎంవోయూ) ఆధారంగా ఈ పీపీఏ చేసుకున్నారు. చత్తీస్ గఢ్ విద్యుత్ తో జరగనున్న నష్టంపై అప్పటి ఎనర్జీ సెక్రటరీ అర్విందకుమార్ టీఎస్ ఈఆర్సీకి 2016 డిసెంబర్‌లో లెటర్ రాశారు. దీంతో ఆగ్రహించిన గత బీఆర్‌ఎస్ సర్కారు ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గా పంపింది. ఆ తర్వాత చిన్ని చిన్న మార్పులతో టీఎస్ ఈఆర్సీ 2017 మార్చి 31న అమలుచేస్తూ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

**కరెంటు సరఫరా జరిగిందిలా**

ఒప్పందం ప్రకారం చత్తీస్‌గఢ్ మన రాష్ట్రానికి 1,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయాలి. వెంటనే సప్లై చేస్తామని చెపినప్పటికీ మార్వా ప్లాంటులో పూర్తిస్థాయిలో కరెంటు ఉత్పత్తి 2016 జులైలో స్టార్ట్ అయ్యింది. ఈ ప్లాంటులో కరెంటు ఉత్పత్తి 2017ు18లో 72%, 2018ు19లో 64%, 2019-20లో 27%, 2020ు21లో 39%, 2021ు22లో కేవలం 1,631 మిలియన్ యూనిట్లు (19%) మాత్రమే జరిగింది. ఆ మేరకే సరఫరా చేశారు. 2022 ఏప్రిల్ నుంచి పూర్తిగా సరఫరా నిలిచిపోయింది.

**డిస్కంలకు భారీగా నష్టం**

చత్తీస్‌గఢ్‌నుంచి విద్యుత్ సరఫరా కోసం నాటి బీఆర్‌ఎస్ సర్కారు నేషనల్ పవర్ కారిడార్‌ను కిరాయికి తీసుకున్నది. 1000 మెగావాట్ల కారిడార్ ను 12 ఏండ్ల కోసం డిస్కంలు బుక్ చేసుకున్నాయి. చత్తీస్ గఢ్ నుంచి కరెంట్ వచ్చినా రాకపోయినా పీజీసీఎల్ కు ట్రాన్స్‌మిషన్ చార్జీలు(ఏటా రూ.400 కోట్లకు పైగా) చెల్లించాల్సిందే. దీని వల్ల భారీగా నష్టం జరిగింది. లైన్ రవాణా కిరాయిని అదనంగా రూ.638.50 కోట్లు డిస్కంలు చెల్లించాల్సి వచ్చింది. అలాగే మార్వా ప్లాంటుకు అదనంగా ఫిక్స్‌డ్ చార్జీలు చెల్లించాల్సి ఉండగా దీనిపై వివాదం కొనసాగుతున్నది. ఇలా అన్నీ కలిపి రూ.వెయ్యి కోట్లకు పైగా అనవసర ఆర్థికభారం పడింది.

**కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్**

భద్రాద్రి ప్లాంట్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీహెచ్‌ఈఎల్ నుంచి కాలం చెల్లిన 270 మెగావాట్ ల బాయిలర్‌లను కొనుగోలు చేసింది. ఇలా నాలుగు బాయిలర్‌లకు 1080 మెగావాట్ లతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది. గ్లోబల్ టెండర్లకు పోకుండా ఇండియా బుల్స్ అనే ప్రవైటు కంపెనీ అర్డర్ పెట్టి తీసుకోకుండా ఉన్న కాలం చెల్లిన టెక్నాలజీని నామినేషన్‌గా బీహెచ్‌ఈఎల్ నుంచి తీసుకున్నది. అలాగే నిర్మాణం కూడా ఆలస్యం అయింది. దీంతో జెన్ కోకు భారీ నష్టం కలిగిందనే ఆరోపణలు ఉ న్నాయి.

**యాదాద్రి పవర్ ప్లాంట్**

యాదాద్రి ప్లాంట్ వ్యవహారంలో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్ణయాలు నష్టం కలిగించేలా ఉ న్నాయని, రూ.వేల కోట్ల దుర్వినియోగం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తున్నది. దామరచెర్లలో 4,000 మెగావాట్‌ల కెపాసిటీ తో ఏర్పాటు చేసిన ఈ పవర్ ప్లాంట్ బొగ్గునిల్వలు కేటాయించిన మణుగూరుకు వందల కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో బొగ్గు రవాణాకు అధిక ఖర్చవుతోంది. అలాగే ఈ ప్లాంట్ నిర్మాణంలో సివిల్ వర్క్స్ నామినేషన్ పై బీఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దలకు సంబంధించిన వారికి ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడీషియరీ కమిషన్ పై మూడు అంశాలపై విచారణ చేపట్టింది.

**వంద రోజుల్లో రిపోర్టు**

జ్యుడీషియల్ కమిషన్ బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో విద్యుత్ సంస్థల సీఎండీలు, డైరెక్టర్లతో పాటు అప్పటి ఇంధనశాఖ కార్యదర్శులు, అప్పటి ప్రభుత్వ పెద్దలకు నోటీసులు ఇచ్చి వారి వివరణలు తీసుకుంటున్నది. తాజాగా నిపుణుల నుంచి సూచనలు, సలహాలను సేకరించేందుకు బహిరంగ ప్రకటన జారీ చేసింది. వీటన్నింటిని క్రోడీకరించి వంద రోజుల్లో ఎంక్వైరీ పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వనుంది.

# కొత్త జిల్లాలపై ఆసక్తికర చర్చలు

మొదటి పేజీ తరువాయి

సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ సర్కార్ ముందు మండలాల రేషనలైజేషన్ చేస్తామని చెప్తోంది. దీనివల్ల మండలాలన్నీ ఒకే జిల్లా పరిధిలోకి వస్తాయని, తద్వారా పరిపాలన సౌలభ్యం మరింత మెరుగుపడుతుందని అంటోంది.



**33 జిల్లాలుగా పది ఉమ్మడి జిల్లాలు**

తెలంగాణ రాష్ట్రం 10 ఉమ్మడి జిల్లాలతో ఏర్పడగా అప్పటి సీఎం కేసీఆర్ 2016లో పరిపాలన సౌలభ్యం పేరుతో వీటిని 31 జిల్లాలు చేశారు. ఆపై 2019లో నారాయణపేట, ములుగు జిల్లాలను ప్రకటించి మొత్తంగా రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా మార్చారు.

ఉదాహరణకు వరంగల్‌ను తీసుకుంటే ఈ జిల్లాను ఆరు జిల్లాలుగా విడగొట్టారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాలుగా ఏర్పాటు చేశారు. అయితే, ఏ మండలం, ఏ ప్రాంతం

ఏ జిల్లాలో ఉందో తెలియని విధంగా జిల్లాను విభజించారు. ఒక్కో నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉంది. పాలకుర్తి నియోజకవర్గం చూసుకుంటే పాలకుర్తి కేంద్రం జనగామ జిల్లాలో, తొర్రూర్ మహబూబాబాద్‌లో, రాయపర్తి వరంగల్ జిల్లాలో ఉంది. ఈ లెక్కన అక్కడి ఎమ్మెల్యే మూడు జిల్లాల పరిధిలో నిర్వహించే మీటింగులకు హాజరుకావాల్సి వస్తోంది. ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మూడు జిల్లాల అధికారులతో సమావేశం కావాల్సివస్తోంది.

**సిటీని ఒకే జిల్లా చేసే ఆలోచనలో ఎమ్మెల్యేలు**

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి మొదలుకొని లోకల్ ఎమ్మె ల్యేల వరకు వరంగల్ ను ఆరు ముక్కలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. అదే సమయంలో ప్రజాభీష్టం మేరకు జిల్లాలను కుదించాలంటున్నారు. గత ప్రభుత్వం మాదిరి సొంత నిర్ణయాలను జనాలపై

రుద్దకుండా ప్రజలకు ఇబ్బందుల్లేకుండా జిల్లాల పరిధి మార్చాలని కోరుతున్నారు. ఇందులో ప్రధానంగా గ్రేటర్ వరంగల్ సిటీని తిరిగి ఒకే జిల్లా చేయాలనే ఆలోచనతో ఇక్కడి ఎమ్మెల్యేలున్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, కడియం కావ్య ఇదే విషయమై చాలాసార్లు మాట్లాడారు. దీనిపై కమిషన్ ముందు వాదనలు వినిపిస్తామన్నారు. ఇక ములుగు జిల్లా విషయంలో ఎటువంటి మార్పులు ఉండవని అక్కడి ఎమ్మెల్యేగా మంత్రి సీతక్క ప్రకటించారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇలా**

ఉమ్మడి నల్గొండ జిల్లాను నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలుగా విభజించారు. మండ లాల సంఖ్యను 59 నుంచి 72కి పెంచారు. కానీ ఆయా మండలాల పరిధి అంతా గజిబిజిగా ఉంది. దీనివల్ల ప్రజలు వివిధ రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట యాదాద్రి జిల్లాలో ఉ ండగా, ఇదే నియోజకవర్గంలోని చిట్యాల నల్గొండ జిల్లా పరిధిలో ఉంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం మండలం నల్గొండ జిల్లా పరిధిలో ఉంది. మునుగోడు నియోజకవర్గం ఇటు నల్గొండ, అటు యాదాద్రి జిల్లాలకు విడిపోయింది. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ్‌పూర్ మండలాలు యాదాద్రి జిల్లాలో ఉండగా, కొన్ని మండలాలు నల్గొండ జిల్లాలో ఉన్నాయి. దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలం అయితే ఏకంగా నల్గొండ జిల్లా కేంద్రానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది చాలదన్నట్టుగా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అప్పటి బీఆర్‌ఎస్‌ప్రభుత్వం కొత్తగా ఇంకొన్ని మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసింది. మునుగోడు ఉప ఎన్నికల్లో చండూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయగా, నకిరేకల్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో కొత్తగా కొన్ని మండలాలు ఏర్పాటు చేశారు. ఈ మండలాల్లో ఇప్పటి వరకు పరిపాలన పరంగా ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు.

**పార్లమెంట్ నియోజకవర్గానికో జిల్లా**

నల్గొండలో పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక జిల్లా ఏర్పాటు చేస్తే బాగుండేదని 2016లో మేధావులు, జిల్లా ప్రజలు అభిప్రాయపడ్డారు. కానీ, రెండేసి నియోజకవర్గాలకు ఒక నియోజకవర్గ కేంద్రాన్నే జిల్లాగా ఏర్పాటు చేశారు. దీనివల్ల పరిపాలన సౌలభ్యం కంటే అదనపు పని భారం పెరిగిందని అధికారులంటున్నారు. ఐదేండ్లకోసారి వచ్చే ఎన్నికల నిర్వహణ మరింత కష్టంగా మారింది. అంతేగాక అభివృద్ధి పనులపైనే అధికారుల పర్యవేక్షణ కొరవడి విధులకు ఆటంకంగా మారింది.

**కొత్త మున్సిపాలిటీలు అధ్వానం**

నల్గొండ జిల్లాలో పది వేల జనాభా దాటిన చిన్నచిన్న మండల కేంద్రాల పరిధిలోకి చిన్న గ్రామాలను విలీనం చేసి 2019లో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. దీనివల్ల కలిగిన ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉ ందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం రద్దయ్యింది. ఇంటిపన్నుల భారం పెరిగింది. మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాలు అలాగే ఉన్నాయి. చిట్యాల, చండూరు, నందికొండ, భూదాన పోచంపల్లి, మోత్కూరు వంటి మున్సిపాలిటీల్లో పరిస్థితి అధ్వానంగా ఉంది. మండలాలతోపాటు, కొత్త మున్సిపాలిటీల విషయంలో కూడా ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలని కోరుతున్నారు.

## అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ప్రైవేట్ రంగం ప్రధాన పాత్ర

మొదటి పేజీ తరువాయి

అన్నారు. వివిధ ఆర్థిక పరిశీలనలను ఉటంకిస్తూ, వచ్చే ఐదేళ్లలో ప్రపంచ వృద్ధికి భారతదేశం 18 శాతం దోహదం చేస్తుందని ఆమె నొక్కి చెప్పారు. వచ్చే ముప్పై సంవత్సరాలలో అత్యల్ప డిపెండెన్సీ రేషియోతో భారతదేశం యొక్క స్థిరమైన జనాభా డివిడెండ్ వినియోగంలో పెరుగుదలకు దారితీస్తుందని ఆమె అన్నారు. తయారీ మరియు సేవా రంగంలో భారతదేశం యొక్క పెరుగుతున్న సామర్థ్యాలపై నొక్కిచెప్పిన ఆర్థిక మంత్రి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ రాబోయే సంవత్సరాల్లో వేగంగా వృద్ధి చెందుతుందని అన్నారు. విధాన స్థిరత్వం మరియు ఫ్లిప్ ఫ్లాప్‌లు లేకపోవడమే దేశం యొక్క స్థిరమైన వృద్ధికి కారణమని సీతారామన్ పేర్కొన్నారు. గ్రీన్ ఎకానమీ వైపు దేశం అడుగులు వేస్తున్నాయని, గ్రీన్ ఎనర్జీకి మారడం బాధ్యతాయుతంగా నిర్మించాలని ఆమె అన్నారు.

## విడుదలైన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లు

### ప్రకటన విడుదలచేసిన ఇంటర్మీడియట్ బోర్డు

హైదరాబాద్, మే 17 (తీన్మార్ న్యూస్): ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు బోర్డు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఫొటో, సంతకం, పేరు, మీడియంతో పాటు ఏయే సబ్జెక్టులు రాస్తున్నామో వాటిని గమనించాలని, వాటిలో ఏవైనా తప్పులు ఉంటే తక్షణమే సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్ సంతకాలు లేకపోయినప్పటికీ పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఇంటర్ బోర్డు చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని డిస్ క్వాలిఫై చేయాలంటూ సీఈఓకు ఫిర్యాదు

### ఒక్కో ఓటర్ కు రూ.500 పంచారంటూ రఘునందన్ రావు పిర్యాదు



తెలంగాణ బ్యూరో, మే 17 (తీన్మార్ న్యూస్): మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి డిస్ క్వాలిఫై చేయాలంటూ సీఈఓ వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేశారు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఒక్కో ఓటర్ కు వెంకట్రామిరెడ్డి రూ.5వందలు పంపిణి చేశారంటూ రఘునందన్ రావు తన ఫిర్యాదులో తెలిపారు. పోలింగ్ బూత్ ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్ లలో ఒక్కో గ్రామానికి డబ్బుల పంపిణీ చేశారంటూ రఘునందన్ ఆరోపించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చెగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారని అందులో డబ్బులు దొరికాయన్నారు రఘునందన్. దీనిపై సిద్దిపేట సీపీ, మెదక్ ఎస్పీకి సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. తెలంగాణలో ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాధు చేస్తామని చెప్పారు. ఎఫ్ఐఆర్ లో వెంకట్రామిరెడ్డి పేరును %ూ%5 గా చేర్చారనేది ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని సూచించారు.

## వాహనాల నంబర్ పేటపై టీఎస్ కు బదులు టీజీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

కేంద్రం గ్రీన్ సిగ్నల్ తెలిపింది. వాహనాల నంబర్ పేటపై టీఎస్ ని టీజీగా మార్చేందుకు కేంద్రం ఓకే చెప్పింది. రాష్ట్ర కోడ్ టీజీ ఉ ండే విధంగా గెజిట్ నోటిఫికేషనన్ను కేంద్రంలోని ఉపరితల రవాణా శాఖ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. దీంతో ఇకపై వాహనాల నంబర్ ప్లేట్లపై టీఎస్ స్థానంలో టీజీ ఉండే విధంగా రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపింది. కేంద్రం నోటిఫికేషన్ ప్రకారం సీరియల్ నంబర్ 29 ఏ కింద టీఎస్ స్థానంలో టీజీగా సవరించింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## మిత్రపక్షాలు మద్దతు తప్పని సరా

బిజెపికి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయా? ఆ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటడం కష్టమా? నాలుగు విడతల్లో పూర్తయిన పోలింగ్లో ఆ పార్టీ వెనుకబడిందా? తక్కువ శాతం ఓట్లు పోలింగ్ కావడం దేనికి సంకేతం? ఇండియన్ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. గత ఎన్నికల్లో సూపర్ విక్టరీ సాధించిన భారతీయ జనతా పార్టీకి ఎన్నికల్లో ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తెలుస్తోంది. బిజెపి ఒంటరిగా మ్యాజిక్ ఫిగర్ దాటే అవకాశం లేదని.. మిత్రపక్షాల అవసరం తప్పనిసరి అవుతుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. బిజెపి మాత్రం ఈ ఎన్నికల్లో ఒంటరిగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిసి 400 సీట్లు దక్కించుకోవాలన్న ఆలోచనలో ఉంది. కానీ అది అంత ఈజీ కాదని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ఏడు దశల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నాలుగు విడతల్లో పోలింగ్ పూర్తయింది. జూన్ 1 తో ఏడో దశ పోలింగ్ ముగియనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. కనీసం 400 లోక్సభ స్థానాలను లక్ష్యంగా పెట్టుకొని బిజెపి ఎన్నికల్లో గట్టిగానే శ్రమించింది. అయితే సొంతంగా మ్యాజిక్ ఫిగర్ దాటి అవకాశం లేదని తెలియడంతో కమలనాథుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. ఇప్పటివరకు జరిగిన నాలుగు దశల పోలింగ్ లో తక్కువ కూలింగ్ శాతం నమోదయింది. ఇది అధికార పార్టీలో కలవరానికి కారణమవుతోంది. ఏప్రిల్ 19న జరిగిన తొలి దశ పోలింగ్ ను.. గత ఎన్నికలతో పోల్చుకుంటే నాలుగు శాతం ఓటింగ్ తక్కువగా నమోదయింది. అదే నెల 26న జరిగిన రెండో విడత పోలింగ్లో మూడు శాతం తక్కువగానే పోలింగ్ నమోదయింది. మూడో దశలో 1.2%, నాలుగో దశలో 2.3 శాతం ఓటింగ్ తక్కువగా నమోదు అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీంతో మోడీ గ్రాఫ్ పడిపోయిందన్న సంకేతాలు రావడం బీజేపీకి లోటు. ప్రస్తుతం బిజెపి కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడానికి గొప్పగా చెప్పుకుంటుంది. దేశవ్యాప్తంగా దానినే ప్రచారాస్త్రంగా మార్చుకుంది. కానీ కాశ్మీర్లో బిజెపి పోటీ చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కాశ్మీర్ లోక్సభ ఎన్నికల బరిలో ఏ ఒక్క బీజేపీ అభ్యర్థి కూడా లేకపోవడం రికార్డ్. కాశ్మీర్లో మూడు లోక్సభ స్థానాలు ఉన్నాయి. ఒక్కచోట కూడా బిజెపి పోటీలో పెట్టలేదు. బిజెపి గ్రాఫ్ పడిపోవడం వల్లే అక్కడ పోటీ చేయడం లేదన్న ప్రచారం ఉంది. అయితే కాశ్మీర్ విషయం పక్కన పెడితే.. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు కనీసం 272 సీట్లు రావాలి.. కానీ విజయం ముంగిట బిజెపి నిలిచిపోతుందని? అప్పుడు స్నేహితుల మద్దతు కీలకమవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ విశ్లేషణలతో కాషాయ దళంలో కలవరం రేగింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న నియోజకవర్గం వారణాసి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగానే కాదు, భూమ్మీద వేల ఏళ్లుగా మనుగడలో ఉన్న చారిత్రక నగరంగానూ వారణాసి ప్రసిద్ధిగాంచింది. 2014లో మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్లోని వడోదర లోక్సభ నియోజకవర్గంతో పాటు వ్యూహాత్మకంగా వారణాసిలోనూ పోటీ చేశారు. ఈ చర్య ఉత్తర్ప్రదేశ్లో అత్యధిక సీట్లు గెలుపొంది కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదపడింది. 2019లో మరోసారి పోటీ చేసి గెలుపొందగా, ఇప్పుడు మూడోసారి మోదీ మళ్లీ పోటీ చేస్తున్నారు. జూన్ 1న చివరి విడతలో భాగంగా పోలింగ్ జరుపుకోనున్న ఈ నియోజకవర్గంలో మోదీని మరింత భారీ మెజారిటీతో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నాయి. మోదీని ఓడించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా జట్టుకట్టిన విపక్షాలు.. ఈ నియోజకవర్గంలోనూ ఐక్య పోరాటం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌ను గెలిపించడం కోసం ఆ పార్టీతో పాటు రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ సమాజ్‌వాదీ కూడా శ్రమిస్తోంది. అజయ్ రాయ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగానూ ఉన్న విషయం గమనార్హం. “అబ్‌కీ బార్ దస్ లాఖ్ పార్” అంటూ మొత్తం 10 లక్షల ఓట్లు దాటి మోదీకి పోలయ్యేలా రాజకీయ నినాదంతో బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తద్వారా 7 లక్షలకు పైగా మెజారిటీ సాధించవచ్చన్నది వారి ఆలోచనగా కనిపిస్తోంది. 1991 నుంచి ఈ స్థానంలో బీజేపీయే గెలుపొందుతూ వస్తున్నప్పటికీ 2004లో మాత్రం ఓటమిపాలైంది. మోదీ హయంలో కాశీలో జరిగిన అభివృద్ధి, కాశీ విశ్వనాథ్ కారిడార్ ఏర్పాటు, నగరంలో మౌలిక వసతులు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ఆధునీకరణతో పాటు నగరంలో ఎక్కడికక్కడ వంతెనల నిర్మాణం గురించి కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ ఆస్పత్రి, క్రికెట్ స్టేడియం, నగరంలో అమలు చేస్తున్న పరిశుభ్రత వంటివి కూడా కలిసొచ్చే అంశాలు. కొన్ని దశాబ్దాలుగా ఈ నగరాన్ని సందర్శిస్తున్న దేశ, విదేశీ యాత్రికులు నగరంలో చోటుచేసుకుంటున్న మార్పులు, జరుగుతున్న అభివృద్ధి, పెరిగిన మౌలిక వసతులను ప్రత్యక్షంగా గమనిస్తున్నారు. మిగతా మూడు విడతల పోలింగ్ లోనైనా రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైతే.. బిజెపి గట్టెక్కినట్టే.

# అభివృద్ధిపై స్పీడ్ పెంచిన సీఎం

**– రుణమాఫీకి రంగం సిద్ధం**
**– బ్యాంకుల నుంచి ప్రభుత్వానికి నివేదికలు**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే17(తీన్మార్ న్యూస్): ఇంతకాలం పాటు పార్లమెంటు ఎన్నికలు బిజీ బిజీగా గడిపిన అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నికల ముగిసిన వెంటనే తెలంగాణలో అభివృద్ధి పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి వరుసగా సమీక్ష సమావేశాల నిర్వహిస్తూ అభివృద్ధిపై స్పీడ్ పెంచారు. ప్రతిపక్ష పార్టీలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ముఖ్యమంత్రి గత అసెంబ్లీ ఎన్నికలు వచ్చిన హామీలపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని అమలు చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ముఖ్యంగా ప్రధానంగా ఈ రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది రైతులు పంట రుణాల పేరుతోన బ్యాంకుల్లో తీసుకున్న రెండు లక్షల రూపాయల వరకు ఇచ్చిన హామీ ప్రకారం మాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆగస్టు 15 లో రుణమాఫీ చేసి తీరుతామని ప్రతిపక్ష పార్టీ అయిన టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలకు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని కమర్షియల్ వాణిజ్య బ్యాంకులతో సహా ప్రాథమిక కోపరేటివ్ సింగల్ విండో బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న అప్పు వివరాలు రెండు లక్షల రుణమాఫీకి అర్హత కలిగిన రైతులు జాబితాను బ్యాంక్ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ప్రభుత్వానికి అందజేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు, వేగంగా రుణమాఫీ కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం నిలకడ లేకుండా రుణమాఫీకి అవసరమయ్యే 35 వేల కోట్ల రూపాయల నిధులను కూడా సమకూర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఎన్ని కోట్ల రూపాయలు అవసరం ఉన్నప్పటికీ వాటిని ఏ విధంగా సర్దుబాటు చేయాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. మొత్తం మీద రుణమాఫీ ప్రక్రియ ఆగస్టు 15 కంటే జూలై నెలలోనే మాఫీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రుణమాఫీ తో పాటు రైతు భరోసా కు కావలసిన నిధులను కూడా సమకూర్చాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖను ఆదేశించారు, ఎకరాకు రూ.7500/- రూపాయల చొప్పున తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు 75 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద జూన్ నెలలో ప్రభుత్వం పెట్టుబడి సహాయాన్ని అందించేందుకు కూడా అడుగులు ముందుకు వేస్తుంది. రైతు భరోసా నిధులతోపాటు పంటల భీమ పథకాన్ని ప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి అతివృష్టి అనావృష్టి వల్ల పంట రుణం నష్టపోయిన రైతులకు పంటల బీమా పథకాన్ని వర్తింపజేసే కార్యక్రమాన్ని కూడా శ్రీకారం చుట్టింది. దీంతోపాటు తెలంగాణలో స్థిరాస్తులైన వ్యవసాయ భూములు ఇళ్ల స్థలాల మార్కెట్ విలువను పెంచేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమైంది. మార్కెట్ విలువ పెరగడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే అవకాశాలు ఉన్నాయి. వీటితో పాటు వర్షాలు తెలంగాణలో మెల్లిమెల్లిగా కదలడం తో ఎక్కడ కూడా డ్రైనేజీలు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ప్రమాదాలు జరగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సంబంధిత మున్సిపల్ అధికారులను విద్యుత్ శాఖ అధికారులను, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు ఎక్కడ కూడా నష్టం జరగకుండా ఇప్పటినుంచి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటితోపాటు తెలంగాణలో సంక్షేమ పథకాలైన ఆరు గ్యారెంటీ పథకాలను కూడా మిగిలిన పథకాలను కూడా అమలు చేసే దిశగా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది. తొందరలోనే మరో స్థానిక సంస్థ ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నాయని మున్సిపల్ ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు ఏ క్షణంలోనైనా ఈ రాష్ట్రంలో జరిగే అవకాశాలు ఉన్నాయి.



ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటి నుంచే అభివృద్ధి పనులపై దృష్టి కేంద్రీకరించి సంపదను సృష్టించుకోవడం నష్టాల్లో ఉన్న అప్పుల్లో ఉన్న ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించి ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. మొత్తం మీద రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిరోజు ప్రతిక్షణం అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తూ పథకాల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తే రాబోయే 10 సంవత్సరాల కాలం పాటు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇతర పార్టీలకు చోటు ఉండదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, అందుకే ప్రభుత్వం గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నీతివంతమైన పాలన ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అందించడమే లక్ష్యంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగుతుందని చెప్పవచ్చు.



# తెలంగాణలో పులకరించిన తొలకరి వర్షం

**– కోటి ఆశలతో ఖరీఫ్ కు సిద్ధమవుతున్న రైతన్నలు**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 17(తీన్మార్ న్యూస్): తెలంగాణలో అనుకున్న దానికంటే ముందే తొలకరి జల్లులు రైతులను పలకరించాయి. ప్రతి సంవత్సరం జూన్ 20 వరకు తెలంగాణ రాష్ట్రానికి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వస్తున్న సందర్భాలలో రైతంగం ఖరీఫ్ సీజన్ లో పంటలు వేయడానికి వెనక ముందు ఆలోచించే రోజుల్లో ఈ సంవత్సరం క్రోధిసంవత్సరంలో వర్షాలు అనుకున్న దానికంటే ముందుగానే తెలంగాణలో విస్తారంగా కురుస్తున్నాయి. ఈ ముందస్తు వర్షాలు మరో రెండు మూడు రోజులపాటు తెలంగాణలో వివిధ జిల్లాల్లో కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఖరీఫ్ సీజన్లో తొలకరి జల్లులు రైతులను పులకరించే విధంగా కురవడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మే 31 నాటికి తెలంగాణ రాష్ట్రంలో ఋతుపవనాలు వస్తాయని జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి దిశగా అరేబియా సముద్రం మీదుగా హిమాలయం వైపు తీసుకొస్తున్న ఈ రుతుపవనాలే నైరుతి రుతుపవనాలుగా పిలుస్తారు. తిరిగి అక్టోబర్ మాసంలో వ్యతిరేక దిశగా పయనిస్తున్న రుతుపవనాలను ఈశాన్య రుతుపవనాలు అంటారు. ఆ సమయంలో నైరుతికి వ్యతిరేకంగా గాలులు వీస్తాయి దీనినే ఈశాన్య రుతుపవనాలుగా అంటారు. తెలంగాణలో అనుకున్న





దానికంటే ముందే ఋతుపవనాల రాక ప్రారంభమవుతుందని ఈ సంవత్సరం భానుడు భగభగన సూర్యుడు మండే అగ్ని గోళం అనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాడు. మునుపెప్పుడు లేనివిధంగా ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉక్కు పోతా అధిక ఉష్ణోగ్రతల మూలంగా ఆకాశం బద్దలయ్యే భూమి భూకంపం వచ్చే విధంగా ఈ ఎండలు మితిమీరి రావడం వల్ల ఈసారి వర్షాలు అధికంగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఎండ వేడిమికి వర్షాలు భారీ స్థాయిలో ఉంటాయని అవి కూడా ముందుగానే ఆగమనం చెందడం వల్ల రాష్ట్ర రైతాంగానికి చెప్పుకోలేని ఆనందం అవధులు లేని సంతోషం రైతుల్లో నెలకొన్నది. కానీ వర్షాలు ఈ విధంగా ఉన్నప్పటికీ రైతులకు ఖరీఫ్ సీజన్ కు సిద్ధమవుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతులకు బ్యాంకులను వడ్డీ లేకుండా ఇప్పించాలని, గతంలో తీసుకున్న రెండు లక్షల రూపాయల పంట రుణాలు వెంటనే మాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల రైతు బంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా మార్పు చేసిన ప్రభుత్వం ఎకరాకు 7500 పెట్టుబడి సహాయాన్ని రైతులకు జూన్ చివరి నాటికి అందజేయాలని రైతులకు మందులు ఎరువులు సబ్సిడీపై అందజేసి పంట ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల ముగిసిన వెంటనే తెలంగాణలో అభివృద్ధి పైన దృష్టి పెట్టి ఉన్నతస్థాయి సమక్షా సమావేశం నిర్వహించడం గర్వకారణం అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించడం తెలంగాణ యావత్ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వ్యవసాయ శాఖ పైన సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి 2 లక్షల రూపాయల రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం రైతుబర సన్నిధిలో కూడా తక్షణమే విడుదల చేయాలని అధికారులు ఆదేశించడం శుభ పరిణామం అని రైతులు అంటున్నారు. వ్యవసాయంతో పాటు నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో 2024-2025 సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు విద్యార్థులకు నోటు పుస్తకాలు దుస్తులు వంటి అనేక విషయాల పైన ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి అధికారులను ఆదేశించడం అభినందనీయమని పలువురు అంటున్నారు. మొత్తం మీద ఖరీఫ్ సీజన్ ప్రారంభం కంటే ముందు రైతులకు భరోసా నిధులతో పాటు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేయడానికి కంకణం కట్టుకున్నదని ఇందులో ఎలాంటి అనుమానం లేదని రైతులు తమ తమ వ్యవసాయ పొలాలలో ఖరీఫ్ సీజన్లో పంటలు వేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం గొప్ప విశేషం, ధైర్యంగా రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుడు చేయకుండా వ్యవసాయానికి సిద్ధం కావాలని ప్రభుత్వం సూచిస్తుంది.



# 60 సంవత్సరాలు నిండిన పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలి

**– బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



పాలకవీడు, మే 17(తీన్మార్ న్యూస్): 60 సంవత్సరాలు నిండిన పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 60 ఏళ్ళు వయసు వచ్చినాక సంపాదించే మార్గం లేక సీనియర్ సిటిజన్స్ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, ఆరోగ్య సమస్యల పట్ల ఖాళీ ఇతర కుటుంబ సమస్యల పట్ల గాని, అప్పుడప్పుడు బస్సు ప్రయాణం చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నందున ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచన చేసి పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వర్తింప చేయాలని ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల పేరుతోటి రావడంతో పురుషుల్లో ఒకింత, ప్రభుత్వ వ్యతిరేకత వెల్లూనుకుంటుందని, ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పించడం ద్వారా బస్సుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడి పురుషులు ఇబ్బంది పడుతున్నారని, అందువల్ల కొన్ని ప్రత్యేకమైన మహిళా బస్సు ఏర్పాటు చేసి ఆ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్న మాదిరిగానే ఒంటరి పురుషులకు కూడా పెన్షన్ అందించాలని, భర్త చనిపోతే భార్య ఎలాగోలా జీవిస్తుందని, అదే భార్య చనిపోయిన భర్త జీవితం దుర్భరం అవుతుంది అన్న విషయాన్ని గమనించి భార్య చనిపోయిన పురుషులు కూడా ఒంటరి పురుషుల పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట.. హైకోర్టు తీర్పుపై స్టే



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికల చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అత్యున్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జులైకి వాయిదా వేసింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే ఫోర్జరీ సంతకాలతో తన పేరిట నామినేషన్ ఉపసంహరణ పత్రాలు సమర్పించారని కాంగ్రెస్ అభ్యర్థి పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ వాదనల అనంతరం దండె విఠల్ ఎన్నికల చెల్లదని హైకోర్టు ప్రకటించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దండె విఠల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు స్టే విధించింది.

# లోక్ సభ ఎన్నికల్లో గెలుపుహో ఇండియా కూటమిదే..!

## – రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 17(తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమీ విజయం సాధిస్తుందని, ఎన్డీయే కూటమీకి ఓటమి ఖాయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.. శుక్రవారం ఆయన రాయిబరేలి నుంచి ఒక పత్రికహో ప్రకటన విడుదల చేశారు. యువనేత రాహుల్ గాంధే దేశ ప్రధాని అవుతారని రాయబరిలో ప్రచారం చేస్తున్న తమకు స్థానికులు బ్రహ్మరథం పడుతున్నారని వెల్లడించారు. ఇప్పటికే బ్యాంకుల, విమానాశ్రయాలను, విద్యా వ్యవస్థ లను ప్రైవేట్ పరం చేశారనిహోరేపు అధికారంలోకి వస్తే అంతా ప్రైవేటుపరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రైతాంగ వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా గాలికి వదిలేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన



మేనిఫెస్టో విప్లవాత్మకంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించగలదని దేశ ప్రజలు విశ్వ సిస్తున్నారని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఈదేశ ప్రజల మనోభావాలకు, ఆ కాంక్షలకు అనుకూలంగా కాంగ్రెస్ పాలన కొనసాగు తుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి భారీ మెజారిటీతో గెలుపొందుతారని, అదే ఉత్సాహంతో రాహుల్ గాంధీ గెలుపు కోసం రాయిబరేలి వచ్చామని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా గట్టురాజు ను అభినందించిన ముఖ్యమంత్రి

## – ఎనుముల రేవంత్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 17(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మాదాపూర్ దస్పల్ల హెూటల్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా కూడా లేవు అలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం కోసము సోషల్ మీడియా చాలా కీలకంగా పని చేసిందని, గత పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నో కష్టాలలో అయినా చలించకుండా పార్టీ వెంట ఉండి తమకు అండగా ఉంటూ ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని తీసుకెళ్లడంలో సోషల్ మీడియా విజయవంతంగా పని చేసిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియా పనితీరు వల్ల రాష్ట్రంలో 13 సీట్లు గెలుస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మనం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేసి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలవాలని కోరారు. సోషల్ మీడియా ప్రతి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వనపర్తి సోషల్ మీడియా టీం ఫోటో దిగే సందర్భంలో రేవంత్ రెడ్డి రాజకీయంలో నేను కూడా చిన్నారెడ్డి శిష్యుని అని ఆయన చరువతో ఈరోజు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ప్రత్యేకంగా అభినందించారు. గట్టు రాజు మాట్లాడుతూ మా సోషల్ మీడియా వాళ్లు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిష్టతకు, ప్రభుత్వం ఏర్పడటానికి చాలా కష్టపడ్డాం. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను అధిష్టానం రేవంత్ రెడ్డి గుర్తించడం సంతోషాన్ని కలిగించింది. మా సోషల్ మీడియాకు సహకరించిన పెద్దమందడి మండల్ నాయకులకు, జిల్లా నాయకులకు, పార్టీ అభిమానులకు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం.

వనపర్తి ప్రతినిధి, మే 17(తీన్మార్ న్యూస్): అల్వాల గ్రామంలో శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దివ్య ఆశీస్సులతో ఏర్పాటు చేస్తున్న జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోశాల లో శ్రీ ఆంజనేయ స్వామి మాలాదారాణ స్వీకరించిన స్వాములతో, పూజా కార్యక్రమం భజన కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ద్యాన మాస్టర్ జ్ఞనేశ్వరి స్వప్న పాల్గొని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, ద్వారానే కాలజ్ఞానం ముందు ముందు జరిగే విషయాలు బోధించారు అని చెప్పారు. అదేవిధంగా గోశాల వ్యవస్థాపకులు రాములు విరాట్ మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్రులు కాలజ్ఞానప్రవక్తగా ప్రజలందరికీ తెలిసినవారు, పామరులు 'జేజినాయన' ఎపుడో చెప్పారంటూ కాలజ్ఞాన తత్వాలలో ఇమిడివున్న వివిధ ప్రాపంచిక విషయాలను, తమ అనుభవాలను, సమకాలీన వింతలనూ కాలజ్ఞాన అంశాలతో సరిపోల్చటం తెలిసిందే. విజ్ఞులెందరో కాలజ్ఞానాన్ని, తత్వాలను, వారి యోగజ్ఞానాన్ని, ఆయన నెరపిన కులాతీత, మతాతీత సంఘసంస్కార, మహిళాభ్యుదయ ఉద్యమాలను, ఆధ్యాత్మిక భావనలను విశ్లేషించారు. విశ్వ విద్యాలయాలలో పరిశోధనా గ్రంథాలను, పత్రాలను సమర్పించారు. వీరబ్రహ్మేంద్రుని అభ్యుదయ వాదిగ, మహిళాపక్షపాతిగా, సంఘ సంస్కరణ వాదానికి ఆద్యులుగా ఉపన్యాసాలు, వ్యాసాలు, గ్రంథాలు అనేకం వెలువడుతున్నాయని





తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల గ్రామ పెద్దలు రాజమహేందర్ రెడ్డి, పసుల శ్రీను వాసులు యాదవ్, బాల్రెడ్డి గొల్ల వేంకటన్న యాదవ్, రవిందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఏర్పుల బాలకృష్ణ యాదవ్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల వివోఏ కమిటీ ఎన్నిక

## – మండల అధ్యక్షురాలిగా జయమ్మ ఎన్నిక



ఆత్మకూర్, మే 17(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం రోజు వనపర్తి జిల్లా వివోఏ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆత్మకూరు మండల వివోఏ అధ్యక్షులుగా తిప్పడంపల్లి జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కార్యదర్శిగా అనురాధ, కోశాధికారి పల్లవి ని ఎన్నుకున్నారు. అనంతరం జయమ్మ మాట్లాడుతూ వివోఏ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వివోఏ లకు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వివోఏలు ఏ రవి, ధనుంజయ్ గౌడ్, రమేష్, కోటకొండ తిరుపతమ్మ, శ్రీలత, ఉమావతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందచేత



## – పేద కుటుంబాలకు సాయం అందిస్తున్న రేగు ఫౌండేషన్ కన్వీనర్ సిద్ధులు

రాజాపేట, మే 17(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల బొల్లం రామయ్య మరణించగా ఆ కుటుంబానికి శుక్రవారం రేగు సిద్ధులు 50 కిలోల బియ్యం రేగు ఫౌండేషన్ ద్వారా అందజేసారు. మండల కేంద్రంలో మృతుల కుటుంబాలకు రేగు ఫౌండేషన్ ద్వారా బియ్యాన్ని అందజేస్తున్న రేగు ఫౌండేషన్ వారికి పట్టణ ప్రజలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, చింతలకోటయ్య, దాసు, గుర్రం శ్రవణ్, గజ్జల రాజు, సిరిపంగ మహేష్, లక్ష్మీ నారాయణ, నాగరాజు, పోచయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు సిద్ధులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ పెద్దలు అభినందించారు.

# మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 17(తీన్మార్ న్యూస్): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయన మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఆర్.అండ్.బి., ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మండల విద్యా అధికారులు, ఏపీఎంలు, మెప్మా అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో త్రాగు నీటి పనులను ఆయన సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, మేజర్ మైనర్ మరమ్మత్తులకు చేపట్టవలసిన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, చేపట్టిన తర్వాత ఫోటోలను తీయాలని తెలిపారు. పురోగతిలో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రారంభం కాని పనులను వెంటనే చేపట్టాలని, పనులకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని, పూర్తయి



పనుల రిపోర్టులు సమర్పించి నిధులు పొందాలని, పనులలో వెనుకబడిన మండలాలు సకాలంలో లక్ష్యాలు సాధించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఎంపిడిఓలు, ఎంఇఓలు, ఎపిఎం లు, పంచాయితీరాజ్, ఆర్.అండ్.బి, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో గ్రామ స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలుకాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్సుల కుట్టు పనులు స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని, ఏ సంఘంలోనైనా కెపాసిటీకి తగిన పనులు చేయలేకపోతే ఇతర సంఘాలకు అప్పగించాలని, సకాలంలో డ్రెస్సులు కుట్టేలా క్షేత్రస్థాయిలో ఎపిఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా కార్యాచరణ ఉండాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామ స్థాయి, అర్బన్ స్థాయిలో రోజు వారి పర్యవేక్షణ ఉండాలని, పైపుల లీకేజీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి వనరులను శుభ్రం చేయించడంతో పాటు ప్రతి నెలా 1, 11, 21 తేదీలలో ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, త్రాగునీటి అవసరాలకు ఎస్.డి.ఎఫ్. నిధులు, డిపార్టుమెంట్ నిధులు, గ్రామ పంచాయితీ నిధులను వినియోగించాలని, సమస్యలు తలెత్తకుండా, అవసరమైన చోట త్రాగునీటి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, ట్యాంకర్లను, ప్రయివేటు బోర్లను వినియోగించాలని, ప్రజలకు త్రాగునీరు అందించడమే మొదటి ప్రాధాన్యతగా భావించి క్షేత్రసాయిలో ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, జిల్లా విద్యా శాఖ అధికారి కే. నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.



# ఆలేరు మండల వీవర్స్ సెల్ అధ్యక్షుడిగా మెరుగు శ్రీధర్





భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 17(తీన్మార్ న్యూస్): ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ వీవర్స్ సెల్ అధ్యక్షుడిగా మెరుగు శ్రీధర్ ను నియమించారు. శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రభుత్వము చేనేత కార్మికులకు అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ నియామక పత్రాన్ని అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ నేత కు మండల వీవర్స్ అధ్యక్షుడు మెరుగు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రచ్చ హనుమంతు, బిర్రు లక్ష్మిపతి, అంబటి చంద్రమౌళి, కొండ కిషోర్, బిర్రు శ్రీనివాస్, బేతి ఉప్పలయ్య, ఎన్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో రైతు సంక్షేమాన్ని పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటు

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి

కోరుట్ల: పదేళ్ల పాలనలో ఏనాడూ రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు విషయంలో ధర్నాలు చేయడం సిగ్గుచేటని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి , లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విమర్శించారు . మెట్ పల్లిలో శుక్రవారం నాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోనుందని భావించి ఉనికి కోసమే ఆ పార్టీ నేతలు వరి ధాన్యం కొనుగోళ్ల పేరుతో ధర్నాలు అంటూ డ్రామాలాడుతున్నారనీ ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తూ ప్రాణాలు కోల్పోయినప్పటికీ కెసిఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గత పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వం రైతులతో ఎలా ప్రవర్తించిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు . ఖమ్మం మిర్చి రైతులకు బేడీలు వేసి గజదొంగల్లా రోడ్డుపై కొట్టుకుంటూ తీసుకెళ్లింది కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ సర్కారు కాదా? అని ప్రశ్నించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఎప్పుడైనా, ఎక్కడైనా పరామర్శించి నష్ట పరిహారం చెల్లించిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. వరి పంట వేస్తే ఉరే అని ప్రకటించిన కెసిఆర్ ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవి పోయాక రైతులపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరి ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో ప్రతి క్వింటాలుకు 6 నుంచి10 కిలోల వరకు తీసేసి రైతులను నష్టపరుస్తూ రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూర్చి కమీషన్లకు లాలూచీ పడి రైతన్నలను ఆర్థిక దోపిడికీ గురి చేసిందని శేర్ నర్సారెడ్డి దుయ్యబట్టారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యానికి కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో ఆగస్టు 15వ తేదీలోగా 2లక్షల రుపాయల వరకు రైతు రుణమాఫీని చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోందనీ, వచ్చే వర్షాకాలం సీజన్ నుంచి వరి ధాన్యానికి 500రుపాయల బోనస్ ను ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉందనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు .

# వాల్మీకి ఆవాసంలో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసములో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వాల్మీకి ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, నందేల్లి మదన్ మోహన్ రావు లు తెలిపారు. తల్లిదండ్రులు లేకుండా లేదా ఒక్కరు మాత్రమే ఉన్నా పేదకుటుంబంలో పుట్టి, చదువు పట్ల ఆసక్తి ఉండి, చదువు అందుబాటులో లేని కుటుంబాలకు చెందిన విద్యార్థులు అర్హులు. పూర్వ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ . జగిత్యాల జిల్లాల నుంచి 2వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆవాసములో సీట్ల కొరకు ఈ నెల 31 తేదీలోగా వాల్మీకి ఆవాస కార్యాలయం జగిత్యాల లో దరఖాస్తులు పూర్తిచేసి అందజేయాలన్నారు. అలాగే విద్యార్థి కుటుంబీకులు అనగా తల్లిదండ్రులు లేదా నానమ్మ, అమ్మమ్మ వాళ్లు జగిత్యాల లోకల్ గా ఉంటే అప్లై చేసుకోవటానికి అర్హులు కాదు.

# తెలుగు రాష్ట్రాలకు కుండబోతే..

### వచ్చే 5 రోజులు భారీ వర్షాలు..

తెలుగు రాష్ట్రాలను అలర్ట్ చేసింది వాతావరణశాఖ. రానున్న ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయంటూ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఎల్లో హెచ్చరిక జారీచేసింది. ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏపీలో ఐదు రోజులపాటు కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కోస్తాంధ్రను ఆనుకుని ఉపరితల ద్రోణి ఏర్పడటం కారణంగా కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది వాతావరణశాఖ. దీంతో ఇవాళ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని చెప్పింది. అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం. నైరుతి రుతుపవనాలు ఈనెల 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడటం కారణంగా.. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. గంటకు 40 నుంచి50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది తెలిపింది వాతావరణశాఖ.

తెలంగాణలోను వచ్చే 5 రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇవాళ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఐదు రోజుల పాటు ఆయా జిల్లాలకు యెల్లో హెచ్చరిక జారీ చేసింది వాతావరణశాఖ. 18 నుంచి 20 వరకు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వివరించింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై జీహెచ్ఎంసీ అలర్ట్ అయింది. అధికారులతో మేయర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాలాల దగ్గర ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈదురుగాలులతో చెట్లు విరిగే ప్రమాదం ఉన్నందున.. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. మరోవైపు నైరుతి పవనాల విషయంలో వాతావరణ శాఖ తీపి కబురు చెప్పింది. ఈ ఏడాది నైరుతి పవనాలు ఈ నెలాఖరుకు కాస్త అటూ ఇటూ ప్రవేశించవచ్చని ప్రకటించింది. ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావచ్చని స్పష్టం చేసింది. గత ఏడాది నైరుతి తీవ్రంగా నిరాశపర్చింది. వాతావరణ శాఖ తాజా ప్రకటన దేశంలో రైతులతో పాటు అనేక వర్గాల్లో సంతోషాన్ని నింపింది.

# కాంగ్రెస్ లో క్యాంపుల కలకలం..



ఖమ్మం: తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు పూర్తైపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక నుంచి పూర్తి స్థాయిలో పరిపాలనపై దృష్టిపెడుతానని చెబుతున్నారు. రుణమాఫీ,కాంగ్రెస్ హామీల పూర్తిస్థాయి అమలు, మండలాలు, జిల్లాల రేషనలైజేషన్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతానని అంటున్నారు. అయితే టీ-కాంగ్రెస్ బాస్‌గా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన ఈ కామెంట్స్ సంగతి అటుంచితే.. ఆ పార్టీలో కొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మంత్రి వర్గానికి చెందిన కొందరు ముఖ్యుల వ్యవహార శైలితో అప్పుడే కాంగ్రెస్‌లో క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీకి సంబంధించిన కీలక నేతలు రహస్యంగా భేటీ అవుతుండడంతో..ఈ ప్రచారానికి మరింత ప్రయార్టీ ఏర్పడినట్లైంది. రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసిన వెంటనే రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన స్వంత ఊరు ధన్వాడలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారివురు సుదీర్ఘ మంతనాలు జరిపారు. అదే టైంలో ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలతో పాటు తన అనుయాయులతో కేరళ వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది.

అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం మంత్రుల భేటీలు,టూర్ల గురించి అస్సలు మాట్లాడడం లేదు. ఎన్నికలు పూర్తైనందున ఇక నుంచి పరిపాలనపైనే పూర్తిస్థాయిలో నజర్ పెట్టనున్నట్లు చెప్పుకొస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి ఈ రకమైన స్టేట్ మెంట్స్ ఇస్తున్నప్పుడు..భట్టి-దుద్దిళ్ల భేటీ,పొంగులేటి కేరళ టూర్ వెనక ఉన్న మతలబేంటి అనే అంశమే ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ మారింది. లోక్ సభ ఎన్నికలకు ముందు టీ-బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తామేమీ కూల్చబోమని..కానీ,దాని అంతల అదే కూలిపోతే మాత్రం మేమేం చేయలేమని చెప్పుకొచ్చారు. ఇక రెండు రోజుల క్రితం బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కూడా కీలక వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. రేవంత్ సర్కార్ ఆగస్టు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని వెల్లడించారు. గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఇవే సంకేతాలిచ్చారు. దీంతో తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తికా గానే..కాంగ్రెస్ సర్కార్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చనే ప్రచారం జోరుగానే ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న మంత్రులు కూడా క్యాంపు రాజకీయాలు నడుపుతుండడంపై ఆసక్తికర చర్చ మొదలైంది. పొంగులేటి కేరళ వెళ్లడం.. విక్రమార్క,శ్రీధర్ బాబు భేటీ కావడంతో..అప్పుడే సర్కార్‌లో లుకలుకలు మొదలయ్యాయనే టాక్ వినిపిస్తోంది. వెరసి టీ-బీజేపీ నేతల స్టేట్ మెంట్లు..ఇటు అమాత్యుల వరుస భేటీలతో రేవంత్ సర్కార్‌కు ఏదో ఒక రకంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడవచ్చనే డిస్కషన్ మాత్రం జరుగుతోంది.అయితే ఇదే అంశాన్ని టీ-పీసీసీ నేతల వద్ద ప్రస్తావించినప్పుడు మాత్రం తమ పార్టీలో అలాంటి క్యాంపు రాజకీయాలేం నడవడం లేదని కొట్టిపారేస్తున్నారు. కేవలం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున పొంగులేటి విడిది కోసం కేరళకు వెళ్లి ఉంటారని చెబుతున్నారు. అలాగే భట్టివిక్రమార్క-దుద్దిళ్ల శ్రీధర్ బాబు భేటీ వెనక కూడా అంతలా అంతర్యమేమీ లేదని కొట్టిపారేస్తున్నారు. అయితే కాంగ్రెస్ నేతల వివరణలు ఎలా ఉన్నా..మున్ముందు ఏదో జరగబోతుందనే అంచనాను రాజకీయాలు విశ్లేషకులు వేస్తున్నారు. అయితే ఎవరి ఎక్స్‌ఫెక్టేషన్స్ ఎలా ఉన్నా..చూడాలి మరీ మరికొద్ది నెలల్లో ఏం జరగనుందనేది.

# ఈడీకి సుప్రీం కోర్టు షాక్

న్యూఢిల్లీ, మే 17: ఈడీకి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 19 కింద ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), దాని అధికారులు నిందితుడిని అరెస్టు చేయలేరని సుప్రీంకోర్టు పేర్కొంది. అటువంటి నిందితుడిని కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరుకుంటే, వారు ప్రత్యేక కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. "సెక్షన్ 44 కింద ఫిర్యాదు ఆధారంగా ఖఓం సెక్షన్ 4 ప్రకారం శిక్షార్హమైన నేరం గురించి కాగ్నిజెన్స్ తీసుకున్న తర్వాత,ఈడీ..దాని అధికారులు ఫిర్యాదులో నిందితుడిగా చూపిన వ్యక్తిని అరెస్టు చేయడానికి సెక్షన్ 19 కింద అధికారాలను ఉపయోగించలేరు. ఒకవేళ ఈడీ అదే నేరానికి సంబంధిం చిన తదుపరి విచారణ కోసం సమన్ల సేవ తర్వాత హాజరయ్యే నిందితుడి కస్టడీని కోరుతుంది, ఇఆ నిందితుడిని విచారించిన తర్వాత ప్రత్యేక కోర్టుకు దరఖాస్తు చేయడం ద్వారా నిందితుడి కస్టడీని కోరవలసి ఉంటుంది క్లుప్త కారణాలను నమోదు చేసిన తర్వాత, సెక్షన్ 19 కింద నిందితుడిని ఎన్నడూ అరెస్టు చేయనప్పటికీ కస్టడీకి సంబంధించిన విచారణ అవసరమని కోర్టు సంతృప్తి చెందితేనే కస్టడీకి అనుమతి ఇవ్వవచ్చు" అని న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా మరియు ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

అదే నేరానికి సంబంధించి ఈడీ తదుపరి దర్యాప్తు చేయాలనుకుంటే, సెక్షన్ 19 అవసరాలు నెరవేరినట్లయితే, ఇప్పటికే దాఖలు చేసిన ఫిర్యాదులో నిందితుడిగా చూపబడని వ్యక్తిని అరెస్టు చేయవచ్చని కూడా బెంచ్ పేర్కొంది. ఫిర్యాదు దాఖలుచేసే వరకు నిందితుడిని ఇఆ అరెస్టు చేయకపోతే, ప్రత్యేక కోర్టు, ఫిర్యాదును పరిగణలోకి తీసుకుంటే, సాధారణ నియమం ప్రకారం, కోర్టు తప్పనిసరిగా నిందితులకు సమన్లు జారీ చేయాలి మరియు వారెంట్ కాదు. నిందితుడు బెయిల్‌పై ఉన్నప్పటికీ తప్పనిసరిగా సమన్లు జారీ చేయాలి. సమన్ల మేరకు నిందితుడిని ప్రత్యేక కోర్టు ముందు హాజరు పరిచినట్లయితే, అతడు కస్టడీలో ఉన్నట్లు భావించలేము. కాబట్టి నింది తులు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. అయితే, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 88 ప్రకారం బాండ్లను సమర్పిం చాల్సిం దిగా నిందితులను ప్రత్యేక కోర్టు ఆదేశించవచ్చు."అని సుప్రీం కోర్టు పేర్కొంది.

# మరో సమరానికి పార్టీలు సిద్ధం

హైదరాబాద్: తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసినా మరో ఎన్నికకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. అదే ఈ నెల చివరన జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఉప ఎన్నికకు పార్టీలు రెడీ అవుతున్నాయి. మూడు జిల్లాల నేతలతో మూడు పార్టీలు ముమ్మర కసరత్తు ప్రారంభించి.. పట్టభద్రుల స్థానంపై పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సమరం సమాప్తమైన ఎన్నికల మోడ్ మాత్రం పోలేదు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. పల్లా రాజేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్సీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుంచి చింతపండు నవీన్ మల్లన్న, బిఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బిజెపి తరపున ప్రేమెందర్ రెడ్డి బరిలో ఉన్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు గట్టిగా చేస్తోంది. ఈ నెల 27 న ఎమ్మెల్సీ బై పోల్ జరగనుండటంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రధాన పార్టీలు పని ప్రారంభించాయి. బిఆర్ఎస్‌కు సిట్టింగ్ సీట్ కావడంతో ఎలాగైన తిరిగి దక్కించుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఖమ్మం వరంగల్ నల్గొండ్ జిల్లా నేతలతో సమావేశమై వ్యూహ రచన చేశారు. ప్రచార, సమన్వయ బాధ్యతలు కీలక నేతలకు అప్పగించి పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందుకు ప్లాన్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావంపడకుండా.. లోక్ సభ ఎన్నికల ప్రచార జోష్ తో ఎమ్మెల్సీ ప్రచార వ్యూహాలను కేటీఆర్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 12 రోజుల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పట్టభద్రులతో సమావేశాల నిర్వహకు స్కెచ్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ అదే ఊపుతో ఈ ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉంది. ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ఆయా జిల్లా నేతలతో రివ్యూ చేశారు. ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో పాల్గొని గెలిపించే బాధ్యతను వారికి అప్పగించారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని నేతలకు సీఎంరేవంత్ స్పష్టం చేశారు. ప్రచార వ్యూహాలను పక్కాగా అమలు చేసి విజయబావుటా ఎగురవేయాలని కాంగ్రెస్ స్కెచ్ వేసింది. మరోవైపు బిజెపి సైతం ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో పూర్తిగా ఉప ఎన్నికపైనే ఫోకస్ చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఆర్గనేజేషనల్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ మూడు జిల్లాల నేతలు, రాష్ట్ర స్థాయినేతలతో ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జరుగుతున్న మూడు జిల్లాల అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రాష్ట్రనేతలను ఇన్ చార్జులుగా నియమిం చారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపికి ఎంతో పాజిటివ్ ట్రెండ్ వచ్చిందని.. గొప్ప ఫలితాలు రాబోతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. అదే పాజిటివిటీతో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మొత్తంగా మూడు పార్టీలు లోక్ సభ ఎన్నికల తర్వాత మూడు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక టార్గెట్‌గా కార్యచరణలో బిజీ అయి పోయాయి. మరి పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

# పెంపుడు కుక్క వివాదం.. కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు

హైదరాబాద్: పెంపుడు కుక్క విషయంలో తలెత్తిన వివాదంతో రెండు కుటుంబాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ దాడిలో ఓ కుటుంబానికి చెందిన వారు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. కుక్కకు కూడా బలంగా దెబ్బలు తగిలాయి. ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహ్మత్నగర్లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్నగర్ నివాసి మధు కుటుంబం హస్కీ జాతికి చెందిన కుక్కను పెంచుకుంటున్నారు. ఈనెల 8న పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు మధు కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయలుదేరారు. ఆ సమయంలో పెంపుడు కుక్క కూడా వీరితో పాటు బయటకు వచ్చి.. నిర్మాణంలో ఉన్న ఎదురింటి ధనుంజయ్ ఇంటి ఆవరణ లోకి వెళ్లింది. కుక్కను తమపై ఉసిగొల్పారంటూ ధనుంజయ్ కుటుంబ సభ్యులుగొడవకు దిగారు. ఈ గొడవపై రెండు కుటుంబాలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో కోపం పెంచుకున్న ధనుంజయ్ ప్రతికారంతో రగిలిపోయాడు. దాడి చేసేందుకు అవకాశం కోసం వేచి చూశాడు. ఇదిలా ఉండగా.. మంగళవారం సాయంత్రం మధు సోదరుడైన శ్రీనాథ్ కుక్కను తీసుకుని వాకింగ్కు బయలుదేరాడు. ఇది చూసిన ధనుంజయ్ మరో నలుగురితో కలిసి వచ్చి ఇంటి గేటు వద్ద ఉన్న కుక్కను ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా కొట్టారు. ప్రాణంలా చూసుకునే కుక్కను ధనుంజయ్ కొడుతుంటే.. శ్రీనాథ్, అతడి కుటుంబ సభ్యులు కుక్కను కాపాడే ప్రయత్నంలో అడ్డుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ధనుంజయ్ తో సహా ఐదుగురు వ్యక్తులు మూకుమ్మడిగా మధు కుటుంబీకులపై ఇనుప రాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో మధు సోదరుడు శ్రీనాథ్ తో పాటు అతడి తల్లి రాజేశ్వరి, అతడి మరదలు స్వప్నను కూడా ఇనుప రాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపర్చారు. దెబ్బలతో కుక్కతో పాటు కుటుంబ సభ్యుల పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.

# 550 కాంతి సంవత్సరాల దూరంలో త్రినక్షత్ర కూటమి..

### - ఫోటో రిలీజ్ చేసిన నాసా

న్యూయార్క్ : హబుల్ టెలిస్కోప్‌కు ఆకాశ అద్భుతం చిక్కింది. విరజిమ్ముతున్న నెబులా నుంచి త్రి నక్షత్ర కూటమి ఉద్భవించింది. ఆ హెచ్‌పీ టావూ ఫ్యామిలీలో ఓ యువ నక్షత్రం కూడా ఉన్నట్లు నాసా పేర్కొన్నది. సుమారు 550 కాంతి సంవత్సరాల దూరంలో ఆ నక్షత్రం జన్మించినట్లు నాసా వెల్లడించింది. హెచ్‌పీ టావూ నక్షత్ర కుటుంబంలో హెచ్‌పీ టావూ, హెచ్‌పీ టావూ జీ2, హెచ్‌పీ టావూ జీ3 నక్షత్రాలు ఉన్నాయి. ఈ మూడింటిలో మిళమిళలాడుతున్న హెచ్‌పీ టావూ చాలా చిన్న వయసున్న నక్షత్రం. సూర్యుడి తరహాలో ఉద్భవిస్తున్న ఈ నక్షత్రం వయసు 10 మిలియన్ల సంవత్సరాలు ఉంటుందని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. మన సూర్యుడి సుమారు 4.6 బిలియన్ల ఏళ్ల క్రితం పుట్టిన విషయం తెలిసిందే.

# అన్నింటా కూటమిదే పై చేయి

తాడేపల్లిగూడెం: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ నుకలిసిన నియోజకవర్గ కూటమి నాయకులు పట్టణం లేదు పల్లె లేదు వార్డు లేదు అన్ని ప్రాంతాల్లోనూ కూటమి తన హవా చాటుకుందని కూటమి నాయకులు స్పష్టం చేశారు. తాడేపల్లిగూడెంలోని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాసును గురువారం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం పట్టణం, తాడేపల్లిగూడెం మండలం, పెంటపాడు మండలం లోని గ్రామాలకు చెందిన కూటమి నాయకులు విడివిడిగా బొలిశెట్టితో సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో, వార్డుల్లో కూటమి హవాను విశ్లేషించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి తరుపున తిరిగిన నాయకులతోపాటు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా జగన్మోహన్ రెడ్డిని తరిమి కొట్టేందుకు కసిగా పని చేశారని. జగన్ మరోసారి అధికారం చేపడితే రాష్ట్రానికి కలిగే ప్రమాదాన్ని అంతా గుర్తించారన్నారు. రాష్ట్రంలో రామ రాజ్యం స్థాపించడం ఖాయమని నరేంద్ర మోడీ ఆశీస్సులు, చంద్రబాబు నాయుడు విజన్, పవన్ కళ్యాణ్ నిబద్ధత అన్నీ కలిపి రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్లడం ఖాయమన్నారు.

# కంగనా కు అంత ఈజీ కాదా...?



సిమ్లా : దేశంలో పార్లమెంట్ కు 4వ ఫేజ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఐక ఐదో ఫేజ్ కు కొన్ని రాష్ట్రాలు సిద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 7వ ఫేజ్ కు చివరి గడువు కావడంతో ప్రధాని నరేంద్రన మోడీ కాశీ నుంచి తన నామినేషన్ దాఖలు చేశారు. ఇదే రోజు మరో అభ్యర్థి బాలీవుడ్ నటి కంగనా రౌనత్ తన నామినేషన్ ను దాఖలు చేసింది. దీంతో దేశం దృష్టి కంగనాపై పడింది. అసలు ఆమె గెలుస్తుందా? ఆమె గెలుపునకు ఏం చేయాలన్న దానిపై విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2009 నుంచి 2021 వరకు, మండి స్థానానికి మూడు సాధారణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడుసార్లు కాంగ్రెస్ తన ఉనికిని చాటుకుంది. 2009 సార్వత్రిక ఎన్నికల్లో వీరభద్ర సింగ్, 2013, 2021 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రతిభా సింగ్ మండి స్థానం నుంచి పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికయ్యారు. 17 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్న మండికి జూన్ 1వ తేదీ పోలింగ్ జరగనుంది. అయితే ఈ ప్రాంతంలో బీజేపీ బాలీవుడ్ నటి అయిన కంగనా రౌనత్ ను బరిలోకి దింపింది. కంగనాను ప్రకటిస్తారన్న విషయం బీజేపీ వర్గాలకు ముందే తెలుసు. ఎందుకంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆమె అభిమాని. గత రెండేళ్లుగా తన రాజకీయ అరంగేట్రం గురించి వార్తలు వస్తూనే ఉన్నాయి. రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆమె కూడా పాల్గొన్నారు. కంగనా మండి జిల్లాలోని ఒక చిన్న పట్టణంలో జన్మించారు. కాబట్టి స్థానికత వర్తిస్తుందని పార్టీ వర్గాలు చెప్తు?న్నాయి. ఆమె ముత్తాత సర్జూ సింగ్ రనౌత్ గతంలో ఎమ్మెల్యేగా పని చేశారు. ఆమె తల్లి, ఆశా రనౌత్, మండిలో పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందింది. ఆమె తండ్రి అమర్‌దీప్ వ్యాపారవేత్త.మండి సిట్టింగ్ ఎంపీ, రాష్ట్ర శాఖ అధ్యక్షురాలైన ప్రతిభా సింగ్ కుమారుడు విక్రమాదిత్య. ప్రతిభా సింగ్ ఈ పార్లమెంట్ స్థానం నుంచి మూడు సార్లు విజయం సాధించింది. కానీ, 2019లో ఓటమి పాలైంది. తర్వాత 2021లో ఉపఎన్నిక జరగగా.. భారీ తేడాతో విజయం సాధించింది. 6 సార్లు హిమాచల్ సీఎంగా పనిచేసిన ఆమె భర్త వీరభద్ర సింగ్ మరణం తర్వాత వచ్చిన ఎన్నికలు కాబట్టి సానుభూతి కూడా తోడైంది. ఈ సారి పరిస్థితులను గమనిస్తే.. మోడీ వేవ్, కంగనా చరిష్మా కలిసి మండి బీజేపీ ఖాతాలోకి వెళ్లే అవకాశాలు దండిగా కనిపిస్తున్నాయి. రెండు సార్లు సిమ్లా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన విక్రమాదిత్య పార్లమెంట్ ఎన్నికల్లో అంతగా రాణించకపోవచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి నేపథ్యంలో 'నేను హిందువును, రాముడి ఆశీస్సులు ఉంటాయి' అంటూ చెప్పుకోవల్సిన పరిస్థితి విక్రమాదిత్యకు ఏర్పడింది. పైగా చివరి నిమిషం వరకు ఆయనను ప్రకటించకపోవడం కొంత వరకు మైనస్ కావచ్చన్న అభిప్రాయాలు ఉన్నాయి.కంగనా రామ్ లల్లా ప్రాణ ప్రతిష్టకు హాజరవడం, బాలీవుడ్ లో మంచి గుర్తింపు ఉన్న నటి, దైవ భక్తురాలు, కుటుంబం రాజకీయ నేపథ్యం ఇవన్నీ ఆమెకు ప్లస్ పాయింట్లుగా కనిపిస్తున్నాయి. నిన్న నామినేషన్ సందర్భంగా తీసిన భారీ ర్యాలో మాజీ సీఎం పాల్గొనడంతో పాటు భారీగా జనం తరలివచ్చారు. ఇవన్నీ ఆమె గెలుపును నల్లేరుపై నడకలాగా మారుస్తాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వారంలో నైరుతి వానలు...

హైదరాబాద్, మే 17: మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది జూన్ కన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 31నే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు ఎ.ఓ.ఆ. వెల్లడించింది.. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతా వరణశాఖ చల్లటి కబురు పంపింది. ఈనెల 31నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టపోయారు. వర్షాలు లేక జలాశయా లన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే.... సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ, ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి.వా తావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చిరుజల్లులు కురిపించడంతో ఆశగా పంటలు వేసి ఆకాశం వైపు ఎదురుచూడటమే పనైపోయింది. వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రైతులు ఆ పంటలను దున్ని మళ్లీ నాటుకోవాల్సి వచ్చింది. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు. ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అదునులోనే పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. గతేడాది మిగిల్చిన పంట నష్టాలను సైతం ఈసారి పూడ్చుకోవాలని వరుణ దేవుడిని వేడుకుంటున్నారు..

# అసద్ లో టెన్షన్....



హైదరాబాద్: ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి టెన్షన్ పట్టుకుందట..! ఈసారి హైదరాబాద్ ఎంపీ సీటేమైనా చేజారుతోందా..? అనే ఆందోళనలో ఉన్నారంటా..! ఈసారి హైదరాబాద్ లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో కేవలం 46.06 శాతమే పోలింగ్ నమోదైంది. ఈ పార్లమెంట్ పరిధిలో ఎంఐఎంకు స్ట్రాంగ్ హోల్డ్ ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లైన చార్మినార్,యాకుత్ పురా, చంద్రాయగుట్టల్లో 42 నుంచి 48 శాతం ఓట్లే పడ్డాయి. అలాగే పతంగికి గట్టి పట్టున్న మలక్‌పేట్‌లోనూ ఈసారి ఓటింగ్ శాతం భారీగా తగ్గిపోయింది. ఇక్కడ గత ఎన్నికలతో పోల్చితే ఓట్లేసేందుకు ఓటర్లు పెద్దగా ఆసక్తిని కనబర్చలేదు. అయితే యాకుత్ పురా,చార్మినార్, చంద్రాయణ్ గుట్ట మాదిరే పతంగికి గట్టి హోల్డ్ ఉన్న మలక్‌పేట్‌లోనూ ఓటింగ్ శాతం తగ్గడంపైనే ఆపార్టీ చీఫ్ అసద్ టెన్షన్ పడుతున్నారు. హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని గోషామహల్,కార్వాన్‌లో బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ యాకుత్‌పురా, చంద్రాయణ్ గుట్ట, మలక్‌పేట్, చార్మినర్ కన్న ఎక్కువ పోలింగ్ నమోదైంది. దీంతో పాటు ఎంఐఎంకు పట్టున్నాయనుకుంటున్న సెగ్మెంట్లలోనూ ఈసారి బీజేపీ అభ్యర్థి మాధవీలతా ప్రచారంతో హోరెత్తించారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను ప్రస్తావిస్తూ.. క్యాంపెయిన్‌లో దూసుకుపోయారు. ఈమె దెబ్బకు అసదుద్దీన్ కూడా హిందూ దేవాలయాలకు వచ్చి దర్శనం చేసుకోవాల్సి వచ్చింది. అందుకే ఈసారి పోల్ మ్యానేజ్ మెంట్‌లో బీజేపీ అభ్యర్థి మాధవీలతా సక్సెస్ అయినట్లు అసద్ భావిస్తున్నారు. దీనికి తోడు గోషామహల్, కార్వాన్ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెరగడం కూడా ఓవరాల్‌గా ఎక్కడ బీజేపీకి లాభిస్తుందోనని బెంగ అసద్‌ను వెంటాడుతోంది. గోషామహల్, కార్వాన్ లలో 55శాతం వరకు పోలింగ్ జరిగింది. ఇక్కడ మెజార్టీ ఓట్లు బీజేపీకే పడుతాయనడంలో ఏ మాత్రం సంకోచం లేదు. ఇక్కడి మెజార్టీ ఓటర్లు ఎంఐఎం పేరు చెబితేనే మండిపడుతుంటారు. ఈసారి ఈనియోజవర్గాల్లోని టెంపుల్స్‌ను అసదు దర్శనం చేసుకొని వారి ఓట్లను ప్రసన్నం చేసుకునేందుకు యత్నించారు. అయితే మాధవీలతా అసదు ప్రయత్నాలను వమ్ము చేయడమే కాకుండా ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న సెగ్మెంట్లలోనూ ఆమె తన ప్రచారంతో హోరెత్తించారు. దీంతో హైదరాబాద్ పార్లమెంట్ దంగల్ ఆసక్తికరంగా మారడం. బీజేపీ ఎంఐఎం మధ్య హోరాహోరీ పోరు జరగడంతో ఏదైనా మిరాకిల్ జరిగి తనకే మైనానష్టంజరుగుతుందా..అనే ఆందోళనలోఅసదుద్దీన్ ఉన్నారంటా..!

# యూకే ఎన్నికల్లో కరీంనగర్ బిడ్డ

కరీంనగర్, మే 17: బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలుగు వ్యక్తి సిద్దమయ్యారు.. ఈయన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరంకు చెందిన ఉదయ్ నాగరాజు. యూకేలోని లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థిగా పార్టీ ప్రకటించింది. “నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ అనేది అక్కడి బౌండరీ కమిషన్ సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెంట్ నియోజకవర్గం. అయితే, యూకేలోని ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలెక్టోరల్ కాల్కులస్ ప్రకారం నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలువబోతుందని అంచనా వేసింది. ప్రస్తుతం బ్రిటన్ లోనూ ఎన్నికల హడావిడి మొదలయింది. భారతదేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి ఉంది. మంచి పట్టు సాధించిన ఉదయ్ కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో ఉదయ్ నాగరాజు జన్మించారు. శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంతరావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు. చిన్నప్పటి నుంచే కష్టపడేతత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. బ్రిటన్ లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్ లో పాలనా శాస్త్రంలో పీజీ చేశారు. ప్రపంచ సమాజం, భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రభావం ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీలాబ్స్ అనే థింక్-ట్యాంక్ ని నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు ఉదయ నాగరాజు. క్షేతస్థాయి సమస్యలపైన ఉదయ్ కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్ గా, వాలంటీర్ గా, విస్తృత రాజకీయ ప్రచారకుడిగా ఒక దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంతో సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు. దాదాపు అన్ని సర్వే సంస్థల పక్రారం ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని నెలకొల్పనుంది. ప్రఖ్యాత తెలుగు రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా ఈ సర్వేల ఆధారంగా కన్సర్వేటివ్ పార్టీ కనీవిని ఎరుగని రీతిలో ఓడిపోయి లేబర్ పార్టీ గెలుస్తుందని విశ్లేషించారు. గత కొన్ని ఎన్నికల్లోనూ లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఈ నెల జరిగిన కౌన్సిలర్, రాష్ట్ర మేయర్ ఎన్నికలోనూ లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. దీనితో తెలుగు బిడ్డ ఉదయ్ నాగరాజు కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుంది

# పోలీసు జవాను ఆత్మహత్య

శ్రీశైలం: శ్రీశైలం పోలీస్టేషన్ లో కానిస్టేబుల్ గన్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీశైలంలో స్దానికులను పోలీసులను ఒక్కసారిగా ఉలిక్కిపడేటట్లు చేసింది.శ్రీశైలం పోలీస్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శివశంకర్ రెడ్డి ఇవాళ తెల్లవారుజామున సుమారు ఐదుగంటల సమయంలో స్టేషనులోని రెస్ట్ రూములో సర్వీస్ గన్ తో తలకు కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు శ్రీశైలం పోలీసులు చర్చించుకుంటున్నారు.కానిస్టేబుల్ శివశంకర్ రెడ్డి స్వగ్రామం కర్నూలుగా పోలీసులు గుర్తించారు.అయితే ఆత్మహత్యకు గల కారణాలు పోలీసులు విచారణ చేస్తున్నారు కానిస్టేబుల్ శివశంకర్ రెడ్డి 2001వ బ్యాచ్ గా పోలీసులు తెలిపారు. శివశంకర్ రెడ్డి ఆత్మహత్య తెలుసుకున్న వార్త తెలియగానే శ్రీశైలం పోలీసులుగ్ర్నాంతికి గురయ్యారు సిఐ ప్రసాదరావు హుటాహుటిన స్టేషను కు చేరుకుని ఘటన స్దలాన్ని పరిశీలించారు. మృతి చెందిన శివశంకర్ రెడ్డి కుటుంభికులకు సమాచారం తెలిపారు విషయాన్ని ఉన్నతస్దాయి అధికారులకు తెలిపామని సిఐ అన్నారు. శివశంకర్ రెడ్డి (46) కానిస్టేబుల్ గా శ్రీశైలం పోలీస్టేషన్ లొ విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు ఆత్మహత్య వీడియోలను చిత్రీకరించేందుకు పోలీసులు మీడియాను నిరాకరించారు.డిఎస్పి శ్రీనివాసరావు శ్రీశైలం చేరుకున్న తరువాత మీడియాను అనుమతిస్తామని సిఐ ప్రసాదరావు అన్నారు.

# బీజేపీలో జోష్ నింపిన పార్లమెంట్ ఎన్నికలు

**-పెద్దపల్లి సీటు పక్కా బీజేపీదే అంటున్న సర్వేలు**
**-బీజేపీకి కలిసి వచ్చిన ఓటు క్రాసింగ్**
**-గ్రామాల్లో వెలిగిన మోడీ చరిష్మా**
**-మోడీకి కానుకగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానం**
**-బీజేపీ గెలిస్తే ఢిల్లీ దాకా మారు మ్రోగనున్న పెద్దపల్లి కీర్తి**

పెద్దపల్లి : పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు ఈసారి బీజేపీ పార్టీలో జోష్ పెంచిందనే చెప్పాలి. ఇందులో ప్రధానంగా పెద్దపల్లిలో జరిగిన ఎన్నికలు మరి మరి విశేషంగా చెప్పవచ్చు. ఈసారి జరుగుతున్న ఎన్నికలు ఒకవైపు హిందుత్వవాదం పేరుతో మరోవైపు లౌకికవాదం పేరుతో జోరుగా ప్రచారాలు సాగిస్తున్నాయి ఆయా పార్టీల నాయకులు. ఇక అసలు విషయానికి వస్తే పెద్దపెల్లి పార్లమెంటు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి ఎన్నికలు జరిగాయి. ఓటింగ్ శాతం తీసుకుంటే వందకు 60 మంది ఓటు వేసినా ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సిన విశేషమేంటంటే మూడోతరం నాయకుడైన గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం. 24 ఏళ్ల యువకుడు ఇద్దరు ఉద్దండులు, గుర్తింపు ఉన్న పార్టీలతో తలపడ్డారు. ఇటు టీఆర్ ఎస్ నుండి కాకలు తీరిన ఉద్యమ బిడ్డ, మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, మరో వైపు బీజేపీ బ్రాండ్, మోడీ చరిష్మా తో మరో సారి తన అదృష్టం పరీక్షించుకుంటున్న గోమాస శ్రీనివాస్. వీరిలో ఎవరికి వారే పలు ప్రత్యేకతలు ఉన్నా, ముఖ్యంగా ఇక్కడ చర్చించు కోవాల్సింది పార్టీల గురించే. ఇద్దరూ సీనియర్ నాయకుల మధ్యలో ఒక యువ నాయకత్వం గెలుపు ఓటమిలో నిర్ణయించే ఓటర్ల మధ్యలో నిలబడి ఓటు వేసిన గెలుపు కోసం వేచి చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా మతతత్వ బీజేపీ పార్టీ అంటూ ప్రచారం చేస్తే, బీజేపీ మాత్రం అభివృద్ధి మీదనే ప్రచారం దృష్టి సారించింది. ఇక సోషల్ మీడియా మాత్రం అన్ని మసాలలతో ఘాటుగా ప్రచారం చేసిందనే చెప్పాలి. ఇక మోడీని చూసే ఓటు వేయాలని చేసిన ప్రచారం కూడా గ్రామాల్లో సైతం బలంగా నాటుకు పోయింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రస్తుతం పెద్దపల్లిలో బీజేపీలో వర్గ పోరు కనిపించినా అది ఈసారి ఓటర్లను ప్రభావితం చేయలేక పోయింది. పెద్దపల్లిలో బీజేపీ గెలుపు ఖాయమే అనే స్థాయిలో ప్రచారం జోరుగా సాగింది. అలాగే ప్రాంతీయ పార్టీ అయిన టీఆర్ ఎస్ కు బలం ఉన్నా, కేంద్రంలో ఏమి చేస్తుందనే భావన స్థానిక ఓటర్లలో కనిపించింది. యువకులు గ్రామీణ ప్రాంతం ప్రజలు కొంత వరకు బీజేపీకి ఓటు వేశారు. దీనికి తోడుగా శ్రీరామ అక్షింతల సెంటిమెంట్, హిందూ త్వ వాదన కూడా ప్రజల్లోకి చొచ్చుకు పోయింది. దీంతో కాంగ్రెస్, టీఆర్ ఎస్ అనే పార్టీలతో సంబంధం లేకుండా ఏక పక్ష తీర్పు ఇవ్వనున్నట్లు ఓటింగ్ సరళిని చూస్తే అర్థమవుతుంది. 17 లోక సభ ఎన్నికలు ఒక ఎత్తు అయితే ఈ ఎన్నికలు మరో ఎత్తుగా నిలిచాయి. గత లోక్ సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తరుపున గోమాస శ్రీనివాస్ ప్రభావం చూపించినా, టీఆర్ ఎస్ సెంటిమెంట్ ముందు ఓటమి ముంగిట నిలిచారు. కానీ ఇప్పటి పరిస్థితులు మరోలా మారి, బీజేపీ లేపిన సెంటిమెంట్ తో గోమాస బయట పడే అవకాశం 90 శాతంగా ఉన్నాయి. అసలు బీజేపీ ప్రభావం లేదని, గ్రూప్ తాగదాలతో గెలవదు అనే స్థాయి నుండి అందరి చూపు పెద్దపల్లి పార్లమెంట్ పై దృష్టి సారించేలా చేశాయి. ఈసారి గెలిస్తే గోమాసకు మంత్రి పదవి ఖాయంగా చర్చలు జోరందుకున్నాయి. పెద్దపల్లి మరోసారి ఢిల్లీలో వార్తల్లోకి రానున్నదని రాజకీయ విశ్లేషకుల భావన. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా ఉన్నా, ఓటర్ల తీర్పును అందరు గౌరవించాల్సిందే.... కాగా మరో ఇరవై రోజుల్లో నాయకుల భవిష్యత్ తెలనున్నది.

# స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రత

ఖమ్మం: స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటుచేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూం ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు.

# ఆగస్టులో సంక్షోభం తప్పదా...?

హైదరాబాద్,: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన పొలిటికల్ వేడి? ఎంపీ ఎన్నికలు ముగిసినా చల్లారట్లేదు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ఓవైపు? సీట్లు, ఓట్లు పెంచుకున్న బీజేపీ మరోవైపు? అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఇంకోవైపు? ఈ మూడు పక్షాలు హోరాహోరీగా తలపడటంతో పార్లమెంట్ ఫలితాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ప్రధాన పార్టీలు నువ్వానేనా? అన్నట్టుగా తలపడిన ఈ ఎన్నికల్లో? జనం ఎటువైపు నిలిచారన్నదే తెలియాల్సి ఉంది. తమ పాలనకు రెఫరెండమన్న కాంగ్రెస్‌ను ఆదరించారా? బీజేపీకి మరింత బలాన్నిచ్చారా? గ్యారేజీకి పోయిన కారును సపోర్ట్ చేశారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. రిజల్ట్ ఎలా ఉన్నా, నేతల మాటలు మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్తమంటలు రాజేస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డికి ఆగస్టు సంక్షోభం ఎదుర్కోక తప్పదంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చేసిన కామెంట్స్.. దుమారం రేపుతున్నాయి. బీజేపీ నేతల వ్యాఖ్యలకు అదేస్థాయిలో కౌంటర్ ఇస్తున్న కాంగ్రెస్‌నాయకులు? బీజేపీ, బీఆర్ఎస్ నుంచి చేరికలతో రాబోయే రోజుల్లో తమ అసెంబ్లీబలం 90కి పెరుగుతుందంటున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ ఇప్పటికే పలుమార్లు పొలిటికల్ బాంబులు పేల్చిన బీఆర్ఎస్ నేతలు.....జాతీయ పార్టీలకు చెమటలు ఈ ఎన్నికల్లో పట్టించామంటోంది. రాష్ట్రంలో ఏం జరుగుతుందో జూన్4 తర్వాత చూడాలంటున్నారు కేటీఆర్. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడిక చివరి రోజులేనా? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలో భారతీయ జనతా పార్టీ కూల్చేయబోతోందా? తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు సంక్షోభం తప్పదా? రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బిజెపి డెడ్ లైన్ ఫిక్స్ చేసిందా? అంటే ఈ ప్రశ్నలకు బిజెపి సీనియర్ నాయకులు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు బలం చేకూర్చే విధంగా ఉన్నాయి.. ఆ మధ్య తెలంగాణ రాష్ట్రంలో ఏక్ నాథ్ షిండే లు పుట్టుకొస్తారని బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. మరోసారి ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో ఆగస్టు తరహా సంక్షోభం వస్తుందని ఆయన అన్న మాటలు చర్చకు దారితీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిని సకాలంలో అమలు చేయకపోతే ఇబ్బందులు తప్పవు. ఇచ్చిన హామీలను ఆగస్టులో నెరవేర్చాలి. లేకుంటే ఆగస్టు తరహా సంక్షోభం ఖాయమని” లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కమలం పార్టీ నాయకులు కూల్చేస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి డబుల్ డిజిట్ స్థానాలు కనుక వస్తే.. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇటీవల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు పై వాటిని బలపరుస్తున్నాయి. పెద్దగా వివాదాల జోలికి పోనీ లక్ష్మణ్ లాంటి నాయకుడు కూడా.. సంచలన వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. బిజెపి పెద్దల ఆదేశాలు లేకుండా ఆయన అలాంటి వ్యాఖ్యలు చేయరని, కచ్చితంగా తెలంగాణలో బిజెపి పెద్దలు గట్టి ప్లాన్ చేశారనే చర్చ నడుస్తోంది. ఇక ఇటీవల ప్రధానమంత్రి రెండుసార్లు తెలంగాణకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అధికారిక కార్యక్రమంలో విమర్శల జోలికి పోకుండా తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులను మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. అంతేకాదు ఆ సందర్భంలో ఆయనను బడే భాయ్ అని సంబోధించారు. దానికి మోడీ కూడా సమ్మతం అన్నట్టుగా ఓకే చెప్పారు. ఆ మధ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొంతకాలానికి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు.. రాష్ట్రానికి రావలసిన నిధులు, వివిధ ఉద్యోగుల కేటాయింపు పై చర్చించారు. రేవంత్ కలిసిన వెంటనే హోంశాఖ మంత్రి సివిల్ సర్వెంట్లు, ఐపీఎస్ ఆఫీసర్లను కేటాయించారు. అయితే ఇటీవల ఎన్నికల సందర్భంగా అటు రేవంత్ రెడ్డి.. ఇటు నరేంద్ర మోడీ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. అమిత్ షా కూడా తీవ్రస్థాయిలోనే ఆరోపణలు చేశారు. అయితే ఆ మధ్య రేవంత్ రెడ్డి అమిత్ షా డీప్ ఫేక్ వీడియోను ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ చేశారని ఆరోపిస్తూ.. కేంద్ర హోంశాఖ తాఖీదులు పంపించింది. దీనికి రేవంత్ కూడా దీటుగానే బదులిచ్చారు. అయితే అది రెండు పార్టీల మధ్య దూరాన్ని పెంచిందని.. అదే ప్రస్తుత పరిస్థితులకు కారణమైందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఇటీవల పలుమార్లు విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని పడగొడతారు అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. ప్రభుత్వాన్ని పడగొడితే.. ఆ తర్వాత తాను ఏం చేస్తానో స్పష్టం చేశారు. అలాంటి పరిస్థితుల్లో తాను ఇంకో మార్గాన్ని ఎంచుకుంటానని రేవంత్ స్పష్టం చేశారు. ఇక ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మీద గెలిచిన వారే కాకుండా.. భారత రాష్ట్ర సమితిలో గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు వంటి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా చాలామంది క్యూలైన్లో ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. ఒకవేళ భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర తరహా ప్రయోగాన్ని తెలంగాణపై చేస్తే.. అది అంతిమంగా బిజెపికి నష్టం చేకూర్చుతుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. ప్రజాస్వామ్యుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడితే.. అది కేంద్రంలోని బిజెపి పెద్దలకు మాయని మచ్చగా మిగులుతుందని చెబుతున్నారు.

# వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలి

**-మంథనిలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన**

మంథని: వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మంథని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు గురువారం మంథని అంబేద్కర్ చౌక్ లోరాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై మంథని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. బేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధరపై రూ. 500 బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యెగోళపు శంకర్ గౌడ్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య,నాయకులు బత్తుల సత్యనారాయణ, ఎరుకల రవి, మాచిడి సత్యనారాయణ గౌడ్, పుప్పాల తిరుపతి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కాటారం మండలం లో కలెక్టర్ పర్యటన..



జయశంకర్ భూపాలపల్లి: పాఠశాలలు పున ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళ సంఘ సభ్యులు కొడుతున్న విద్యార్థుల ఏక రూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ లు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మండలంలోని మొత్తం 49 మండల పాఠశాలలకు గాను 901 మంది బాలురు, 988 మంది బాలికలతో కలిపి మొత్తం 1889 విద్యార్థులకు 3,878 యూనిఫామ్ లు తయారీకి జీవన జ్యోతి మండల సమాఖ్య సబ్యులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి యూనిఫాంల తయారీ జూన్ 10 వ తేదీలోగా అందించాలని, జూన్ 12 నుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్10 వ తేదీ లోపు బాల, బాలికలకు యూనిఫామ్ లను అందించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన సమాఖ్య మహిళ సభ్యులు విద్యార్థుల కొలతల ఆధారంగా యూనిఫాంలను కుట్టాలని అన్నారు. యునిఫామ్ తయారీలో నాణ్యమైన మెటీరియల్ వినియోగిం చాలని సూచించారు. యూనిఫామ్ ధరించిన పిల్లలు నూతన ఉత్సాహంతో, తేజరిల్లేలా అంత ఖచ్చితంగా విద్యార్థులకు దిద్దినట్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొలతలు 5 గురు చొప్పున భిన్నమైన సైజ్ కొలతలు బేరుజు చేసుకొని మరి బిగుతుగా కాకుండా వదులుగా ఉండే విధంగా యూనిఫామ్ లను కుట్టాలని సమాఖ్య సభ్యులకు కలెక్టర్ సూచించారు. ఈ సీజన్ పూర్తి అవగానే మహిళ గ్రూప్ సబ్యులకు చేయూత కలిపించడానికి ప్రభుత్వ పరమైన యూనిఫామ్ ల తయారీని ప్రభుత్వం మహిళ సంఘాలకు అప్పగించే ఆలోచనలో ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యూనిఫామ్ ల తయారీ విధానాన్ని, బట్ట నాణ్యతను పరిశీలించి మహిళా సమాఖ్య సబ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నరేష్, తహసిల్దార్ నాగరాజు, ఎం పి డి ఓ బాబు, ఎంపిఓ ఉపేంద్రయ్య, యూనిఫామ్ కుట్టు శిక్షకురాలు వనిత, జీవన జ్యోతి మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండలంలోని పోతులవాయి, బయ్యారం గ్రామాల్లో ఎం పి పి యస్ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్12 వ తేదీన పాఠశాలలు ప్రారంభం కానున్నందున పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత పాటిం చాలని, పనుల్లో పెండింగ్ ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. పనులు నిరంతరయంగా జరిగేందుకు ఇప్పటికే 20 శాతం నిధులు విఓ, వివఓ జాయింట్ అకౌంట్లో జమ చేశామని అన్నారు. నిధుల కొరత లేనందున చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి అంచనా వ్యయాన్ని సంబంధిత ఎంపిడిఓలకు అందచేయాలని తద్వారా మిగిలిన మొత్తాన్ని మీ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సంబంధిత విఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు, పంచాయతీ రాజ్ డి ఈ సాయిలు, రెండు గ్రామాలవిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**– జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

జయశంకర్ భూపాలపల్లి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఓ.పీ రిజిస్టర్, శానిటైజేషన్ ను క్రిటికల్, కాజ్ వాలిటి, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. గతంలో ఆపరేషన్ థియేటర్ కు కావలసిన వైద్య పరికరాలకు నిధులు మంజూరు చేయగా ఆపరేషన్ థియేటర్ కు నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను ఆపరేషన్ థియేటర్లోకి ఆప్రాన్ ధరించి వెళ్లి పరిశీలించారు. అనంతరం గతంలో ఆసుపత్రికి 5 ఎయిర్ కండిషనర్లు (ఏసిలు) మంజూరు చేశామని వాటి వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల వ్యాధులు బారిన పడిన ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స తీసుకోకుండా స్థానిక వంద పడకల ఆసుపత్రి లోనే ఆర్థో సేవలు అందుబాటులోకి తేవడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రి లోని వైద్యులు ఓ.పి కోసం వచ్చే రోగులు నిలబడవలసి వస్తుందని, రోగులకోసం 60 త్రీ సీటర్ చైర్స్ మంజూరు చేయాలని. విజ్ఞప్తి చేయగా తక్షణమే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్సకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా, సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. వారికి మనోధై ర్యాన్ని కల్పించాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కోడూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ప్రాజెక్టు ట్రైల్ రన్...



నల్గొండ: యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో చారిత్రక ఘటం ప్రారంభ మైంది. పవర్ ప్లాంట్‌లో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ -1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో బుఖూ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్?లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ. 29,500 కోట్ల నుంచి రూ. 34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ. 50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరో సారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతు లను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యా వరణ శాఖ మంజూరు చేసింది. దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్‌కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు.

# షరతులు లేని బోనస్ రైతులకు ఇవ్వాలి



**మాజీ ఎమ్మెల్యే దాసరి**

పెద్దపల్లి ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల అనంతరం 500 రూపాయలు బోనస్ ఇస్తానని ప్రకటించిన సీఎంరేవంత్ రెడ్డి ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500 ఇప్పటి వరకు అమలు చేయలేదని, అన్ని అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలు ,రైతులు వెంటే ఉ ంటదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు పొన్నమనేని బాలాజీ రావు, నూనెటి సంపత్, తానిపర్తి స్రవంతి మోహన్ రావు,మహిళా నాయకురాలు దాసరి ఉషా, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్ , జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్, పట్టణాధ్యక్షులు ఉప్పురాజ్ కుమార్, పాక్స్ ఛైర్మెన్ లు ,వైస్ ఎంపీపీ లు,గౌరవ కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# మారిపోయిన వాతావరణం...తడిసి ముద్దైన వరిధాన్యం



హైదరాబాద్: వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దైంది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారు అధికారులు. దీంతో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా.. వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలు కురిశాయి. దీంతో ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తడిసి ముద్దైంది. ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. అంతేకాకుండా తేమ శాతం పెరిగిపోయింది. దీంతో తేమ శాతం ఆధారంగానే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే.. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోనరావు పేట మండలం మల్కాపేట గ్రామంలో రైతులు ఆందోళన చేశారు. తడిసిన పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్కెక్కారు. అదే విధంగా పరిధాన్యం తడిసిపోవడంతో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఇంకా 20 శాతం వరకు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు నాతవరణం కూడా మారిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఖరీఫ్ సీజన్ కూడా ఆరంభంకానుంది. వెంటనే.. పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల వరిధాన్యం కొనుగోలు చేసినా.. సకాలంలో డబ్బులు రావడం లేదు. ఈ నాలుగైదు రోజుల్లో వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచిస్తున్నారు. పూర్తి స్థాయిలో పరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిసిపోయిందని రైతులు చెబుతున్నారు. తేను శాతం పేరుతో సరిగా కొనుగోలు చేయడం లేదని అంటు న్నారు. వెంటనే పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలపై కవర్లు కప్పి ఉ ంచినప్పటికీ భారీ వర్షం ధాటికి పలువురు రైతుల ధాన్యం కొట్టుకు పోవడంతో కాపాడుకునేందుకు రైతులు వర్షంలోనే అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. వారసంతలో చిరువ్యాపారులు వాన ధాటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుభీరు మండలంలోని సిర్పెల్లి తండా, గొడిసెర్ఫ్, తదితర గ్రామాల్లో ఉ రుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షం కురిసింది. కోసి ఆరబెట్టిన మొక్కజొన్న, నువ్వు పంటలు తడిసి ముద్దయ్యాయి. సిర్పెల్లి తండాలో విద్యుత్తు ట్రాన్స్ఫర్మర్ గద్దె పై నుంచి పడిపోయింది పలుచోట్ల స్తంభాలు వంగిపోయి విద్యుత్తు సరఫ రాకు అంతరాయం ఏర్పడింది.

# ఆర్టీసీ బస్సుపై దాడి,,,

హైదరాబాద్, మే 17: అల్లరిమూకలు చెలరేగిపోయారు. సైడ్ ఇవ్వలేదంటూ ఆర్టీసీ బస్సుపై తమ ప్రతాపం చూపించారు. అడ్డొచ్చిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేశారు. ఒకరు కాదు ఇద్దరు కాదు? సుమారు 50 మంది యువకులు బస్సుని ఆపి అద్దాలు పగులగొట్టి హల్‌చల్ చేశారు. హైదారాబాద్ శివారు రాచులూర్ గేట్ వద్ద జరిగిందీ ఘటన. కల్వకుర్తి డిపో బస్సును బైక్‌పై వెళ్తున్న కొందరు యువకులు టార్గెట్ చేశారు. ఎంతసేపు హారన్ కొట్టినా సైడ్ ఇవ్వట్లేదంటూ బస్సుని వెంబడించి, ఆపి మరి బస్సు అద్దాలను ధ్వంసం చేశారు. హారన్ కొడితే సైడ్ ఇవ్వడం తెలీదా అంటూ డ్రైవర్, కండక్టర్‌పై దాడికి యత్నించారు. అడ్డొచ్చిన ప్రయాణికులనూ ఇష్టం వచ్చినట్లు దూషించి, వారిని భయ భ్రాంతులకు గురిచేశారు. బస్సుని ఆపడమే కాదు మరికొందరికి ఫోన్ చేసి రప్పించి నడిరోడ్డుపైనే హంగామా సృష్టించారు. అల్లరిమూకల దాడి ఘటనపై కేసు నమోదు చేశారు పోలీసులు. డ్రైవర్, కండక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డ్రైవర్, కండక్టర్ తమ ఫోన్‌లో తీసిన ఫోటోలు, బైక్ నంబర్ల ఆధారంగా యువకుల కోసం గాలిస్తున్నారు. హైదరాబాద్ శివారులో రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోకి చెందిన ఆర్టీసీ బస్సుపై కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారు. బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. అయితే దీనిపై టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఎక్స్ లో స్పందించారు. ప్రజలను నిత్యం సురక్షితంగా గమ్యస్థానాలకు తీసుకెళ్తున్న తమ బస్సులపై కారణాలు లేకుండా దాడులు చేయడాన్ని టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించదని పేర్కొన్నారు. ఈ ఘటనపై రాచకొండ కమిషనరేట్ మహేశ్వరం పీఎస్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారని.. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. బస్సుల ప్రజల ఆస్తి అని.. వాటిని రక్షించుకోవాల్సింది కూడా ప్రజలేనని సజ్జనార్ అన్నారు. పోలీసుల సహకారంతో నిందితులపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామని.. బస్సు డ్యామేడీ ఖర్చులు వారి నుంచి వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# 130 మందికి ఆహ్వానం 30 మంది హాజరు

హైదరాబాద్, మే 17: బీఆర్ఎస్ పార్టీలో మరో చిచ్చు మొదలైందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు పూర్తి కావడంతో ఆ పార్టీ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలపై ఫోకస్ చేసింది. ఎలాగైనా ఎమ్మెల్సీ సీటును గెలుచుకో వాలని ప్లాన్ చేసింది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలను సిద్ధం చేసింది కారు పార్టీ. హైదరాబాద్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక రివ్యూ సమావేశానికి రావాలని ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాలు, నియోజకవర్గాల ముఖ్యనేతలకు పిలుపు ఇచ్చారు కేటీఆర్. విచిత్రం ఏంటంటే 130 మందిని రమ్మంటే.. కేవలం 30 మంది రావడంతో కాసింత అసహనం వ్యక్తం చేశారట ఆ పార్టీ ఉపాధ్యక్షుడు. ఎందుకిలా జరిగిందని కీలక నేతలతో అన్నట్లు సమాచారం. ఇందుకు కారణాలు లేకపోలేదు. సమావేశానికి రాని వారిలో వరంగల్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు వంటి నేతలు ఉ న్నారు. ఉపఎన్నిక అభ్యర్థి రాకేష్‌రెడ్డిని ఆయా నేతలు గట్టిగా వ్యతిరేకించినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో దుమ్మా కొట్టారన్నది బలంగా వినిపిస్తున్నమాట. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న రాకేష్‌రెడ్డి ఏకపక్షంగా ఎంపిక చేయడమే మాజీల అసంతృప్తికి కారణమని తెలుస్తోందిబీఆర్ఎస్ భవన్‌లో ఎప్పుడు మీటింగ్ పెట్టినా భారీగా నేతలు వచ్చేశారు. ఇప్పుడు నేతల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతోందని అంటున్నారు. అన్నట్టు ఆ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని ఓపెన్‌గా చెప్పేశారు. ఈ లెక్కన ఆ పార్టీలో ఉన్న నేతలు ముందుగా వేరే పార్టీతో టచ్‌లో ఉన్నారా అన్న అనుమానాలు లేకపోలేదు. కొద్దిరోజుల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు కూడా రానున్నాయి. మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇంకెంతమంది కారు దిగుతారో అన్న చర్చ అప్పుడే బీఆర్ఎస్ నేతల్లో మొదలైంది. రానున్న రోజుల్లో ఆ పార్టీలో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.

# స్కూల్ పిల్లలతో క్రికెట్.. చిల్ అవుతున్న సన్‌రైజర్స్ సారథి

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో ప్యాట్ కమిన్స్ కెప్టెన్‌గా తన ముద్ర వేశాడు. సారథిగా పగ్గాలు అందుకున్న తొలి సీజన్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ప్లే ఆఫ్స్‌కు తీసుకెళ్లాడు.

దూకుడే మంత్రగా ఆరెంజ్ ఆర్మీని నడిపించిన కమిన్స్ ప్లే ఆఫ్స్ బెర్తు దక్కడంతో కాస్త చిల్ అవుతున్నాడు. అవును.. శుక్రవారం కమిన్స్ సరదాగా స్కూల్ పిల్లలతో క్రికెట్ ఆడాడు. పిల్లల బౌలింగ్‌లో షాట్లు కొడుతూ అలరించాడు. ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

గురువారం ఉప్పల్ స్టేడియంలో వర్షం కారణంగా గుజరాత్ టైటాన్స్‌తో జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో హైదరాబాద్ నేరుగా ప్లే ఆఫ్స్ చేరింది. గత నాలుగేండ్లలో ఆరెంజ్ ఆర్మీ నాకౌట్ దశకు చేరడం ఇదే మొదటిసారి. పదిహేడో సీజన్ మినీ వేలంలో తనకు రికార్డు ధర(రూ. 20.5 కోట్లు) పెట్టిన ఫ్రాంచైజీ నమ్మకాన్ని కమిన్స్ నిలబెట్టుకున్నాడు.

### కెప్టెన్లు మారినా..

గత నాలుగేండ్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, ఎడెన్ మర్క్‌రమ్(%ూఱఎవఅ మీఱతీనెఙ్ముఎ%) .. ఇలా కెప్టెన్లు మారినా హైదరాబాద్ జట్టు రాత మారలే. నిరుడు అయితే చెత్త ఆటతో అట్టడుగున నిలిచింది. దాంతో, కావ్య మారన్ టీమ్.. ఆస్ట్రేలియా



కెప్టెన్‌గా సక్సెస్ అయిన కమిన్స్‌ను రికార్డు ధరకు కొన్నది. ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా అతడికి కెప్టెన్సీ అప్పగించింది.

'రికార్డు బ్రేకర్' ట్యాగ్

కమిన్స్ సారథ్యంలో ఆరెంజ్ ఆర్మీ రికార్డు బ్రేకర్ ట్యాగ్ సొంతం చేసుకుంది. 20 రోజుల వ్యవధిలోనే ఐపీఎల్ చరిత్రను తిరగరాస్తూ రెండుసార్లు అత్యధిక స్కోర్ బాదింది. ఉప్పల్‌లో ముంబై ఇండియన్స్‌పై 277 రన్స్ కొట్టిన హైదరాబాద్.. ఆర్సీబీపై 287 రన్స్ కొట్టింది. 15 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరిన హైదరాబాద్ ప్రత్యర్థి ఎవరు? అనేది చెన్నై సూపర్ కింగ్స్, బెంగళూరు మ్యాచ్‌తో తేలిపోనుంది.

# టీ20 వరల్డ్‌కప్.. వార్మప్‌లో బంగ్లాతో తలపడనున్న భారత్

దుబాయ్: అమెరికాలో జూన్ ఒకటో తేదీ నుంచి టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. అయితే వార్మప్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో ఇండియా తలపడనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. అయితే ఆ మ్యాచ్‌కు చెందిన వేదికని త్వరలో ప్రకటించనున్నట్లు చెప్పింది. ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. దీంట్లో 17 జట్లు వార్మప్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఆ మ్యాచ్‌లు మే 27 వ తేదీ నుంచి జూన్ ఒకటో తేదీ వరకు జరగనున్నాయి. అమెరికా, ట్రినిడాడ్ అండ్ టోబాగో వేదికల్లో మ్యాచ్‌లు ఉంటాయని ఐసీసీ చెప్పింది. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు మాత్రం వార్మప్ మ్యాచ్‌లు ఆడడం లేదు.

ఇంగ్లండ్, పాకిస్థాన్ మధ్య మే 22వ తేదీ నుంచి నాలుగు మ్యాచ్‌ల ద్వైపాక్షి సిరీస్ జరగనున్నది. న్యూజిలాండ్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 8వ తేదీన అఫ్ఘనిస్తాన్‌తో ఆడనున్నది. టెక్సాస్‌లోని గ్రాండ్ ప్రైరరీ క్రికెట్ స్టేడియం, ఫ్లోరిడాలోని బ్రోవార్డ్ కౌంటీ స్టేడియం, క్వీన్స్ పార్క్



ఓవల్, ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో 16 వార్మప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. క్వీన్స్ పార్క్ ఓవర్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య మే 30వ తేదీన జరగనున్న మ్యాచ్‌లకు ప్రేక్షకులను అనుమతించారు.

# ఆర్సీబీ డ్రెస్సింగ్ రూమ్‌లో ధోనీ..

బెంగుళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య డూ ఆర్ డై మ్యాచ్ శనివారం చిన్నస్వామి స్టేడియంలో జరగనున్నది. ఈ రెండు జట్లూ ప్లే ఆఫ్స్ కోసం కుస్తీపడుతున్నాయి. ఈ మ్యాచ్ ఆడేందుకు ఇప్పటికే సీఎస్కే జట్టు స్టేడియంకు చేరుకున్నది. అయితే ఆర్సీబీ డ్రెస్సింగ్ రూమ్‌కు ధోనీ వెళ్లాడు. అక్కడ అతను కాసేపు గడిపారు. ప్లేయర్లతో కలిసి టీ తాగారు. ఆర్సీబీ జట్టు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ధోనీకి వెల్కమ్ చెబుతూ వీడియోను పోస్టు చేసింది. కీలకమైన ఈ మ్యాచ్‌లో ప్లే ఆఫ్స్‌కు వెళ్లాలంటే ఆర్సీబీ భారీ తేడాతో సీఎస్కేపై విజయం నమోదు చేయాల్సి ఉంటుంది. కనీసం 20 పరుగుల తేడాతో నెగ్గితేనే ఆర్సీబీకి ఆ ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ ఆర్సీబీ భారీ తేడాతో నెగ్గకపోతే.. అప్పుడు సీఎస్కే ఓడినా.. ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ప్లే ఆఫ్స్‌కు ఎంట్రీ ఇచ్చిన మూడవ



జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలిచింది. గురువారం మ్యాచ్ రద్దు కావడంతో హైదరాబాద్ రూట్ క్లియర్ అయ్యింది.

# మేడమ్ టుస్సాడ్స్‌లో మైనపు విగ్రహం.. ఆశ్చర్యచకితుడైన స్టార్ ఫుట్‌బాలర్

బెర్లిన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం పేరు చెప్పగానే.. సెలబ్రిటీలు, క్రీడాకారుల మైనపు విగ్రహాలు కళ్ల ముందు మెదులుతాయి. వాటికి ప్రాణం ఒక్కటే ఉండదు అంతే. అంతలా పాపులర్ అయిన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఓ యువ ఫుట్‌బాలర్ ఎంట్రీ ఇచ్చాడు. ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాబే తాజాగా తన నిలువెత్తు మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించాడు. అనంతరం ఇది కలా? నిజమా? అని తన కళ్లను తానే నమ్మలేకపోయాడు. అచ్చుగుద్దినట్టు తన రూపాన్ని పోలిన ఆ విగ్రహాన్ని చూసి ఎంబాపపే ఆశ్చర్యచకితుడయ్యాడు. ప్రపంచ ఫుట్‌బాల్‌లో ఎంబాపే లెజెండ్‌గా ఎదుగుతున్నాడు. లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో తర్వాత గొప్ప ఫుట్‌బాలర్‌గా కీర్తి గడిస్తున్నాడు. ఈ యువకెరటం త్వరలోనే ప్యారిస్ సెయింట్ జర్మనీ క్లబ్‌ను వీడనున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే అతడు పీఎస్‌జీ తరఫున ఆఖరి మ్యాచ్ ఆడేశాడు. అయితే.. తర్వాత ఎంబాపే ఏ క్లబ్‌కు వెళ్తాడు? అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. స్పెయిన్‌కు చెందిన రియల్ మాడ్రిడ్‌కు ఆడుతాడా? లేదాసౌదీ అరేబి యా క్లబ్‌తో ఒప్పందం చేసుకుంటాడా? అనేది తెలియాల్సి ఉంది.

హ్యాట్రిక్ గోల్స్‌తో..



రెండేండ్ల క్రితం ఖతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో ఎంబాపే ఇరగదీశాడు. హెూరాహెూరీగా సాగిన టైటిల్ పోరులో అతడు అర్జెంటీనాకు ముచ్చెమటలు ప చాడు. హ్యాట్రిక్ గోల్స్‌తో ఫ్రాన్స్‌ను దాదాపు గెలిపించినంత పనిచేశాడు. అయితే.. పెనాల్టీ షూటౌట్‌లో 4-2తో గెలుపొందిన మెస్సీ సేన మూడోసారి విజేతగా అవతరించింది. ఆ మోగా టోర్నీ ఆసాంతం అద్భుతంగా రాణించిన ఎంబాపే గోల్డెన్ బూట్ అవార్డుతో సరిపెట్టుకున్నాడు.

# ప్లేఆఫ్స్‌కు హైదరాబాద్.. నాలుగేండ్ల తర్వాత నాకౌట్‌కు ఎస్ఆర్‌హెచ్

### వర్షం కారణంగా గుజరాత్‌తో మ్యాచ్ రద్దు

హైదరాబాద్: 'ఆరెంజ్ ఆర్మీ' అభిమానుల నాలుగేండ్ల ఎదురుచూపులకు తెరదించుతూ ఐపీఎల్-17లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది.

గురువారం ఉప్పల్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరగాల్సిన 'డూ ఆర్ డై' మ్యాచ్ వర్షం కారణంగా టాస్ కూడా పడకుండానే రద్దవడంతో ఇరు జట్లకూ తలా ఓ పాయింట్ కేటాయించడంతో ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా హైదరాబాద్ ప్లేఆఫ్స్ చేరింది. 2020 తర్వాత సన్‌రైజర్స్ నాకౌట్ దశకు చేరుకోవడం ఇదే ప్రథమం. 2021, 2022లో 8వ స్థానంలో ఉన్న హైదరాబాద్.. గతేడాది పదో స్థానంలో నిలవడం అభిమానులను బాధించింది.

గురువారం సాయంత్రం నగరంలో కురిసిన భారీ వర్షంతోనే ఈ మ్యాచ్ సాగేది అనుమానంగా మారింది. వర్షం కాస్త తెరిపినిచ్చాక 6:30 గంటల నుంచి గ్రౌండ్ సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేసేందుకు యత్నించినా.. రాత్రి 8 గంటల తర్వాత వరుణుడు మళ్లీ అంతరాయం కలిగించాడు. రాత్రి 10:30 గంటలకు మైదానాన్ని పరిశీలించిన



అంపైర్లు.. మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్టు ప్రకటించారు. వర్షం కారణంగా తమ అభిమాన ఆటగాళ్ల ఆటను ఆస్వాదించలేకపోయినా.. హైదరాబాద్ ప్లేఆఫ్స్ చేరడంతో అభిమానులు ఖుషీ అయ్యారు. వాన పడుతున్న సమయంలో తెలుగు సూపర్ హిట్ సాంగ్స్‌కు తోడు లైటింగ్ షోతో ఫ్యాన్స్ ఎంజాయ్ చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గత మ్యాచ్‌ల లెక్కనే ఈ పోరుకు 33,781 మంది ప్రేక్షకులు స్టేడియానికి తరలిరావడం విశేషం.

# యోధుడి నిష్క్రమణ.. రిటైర్మెంట్ ప్రకటించిన సునీల్ ఛెత్రి

### జూన్ 6న ఆఖరి మ్యాచ్ అని ప్రకటన

దేశం తరఫున ఆడిన మొదటి మ్యాచ్‌ను నేను ఎప్పటికీ మరిచిపోలేను. మొదటిసారి జాతీయ జట్టు జెర్సీ వేసుకోగానే అందులోంచి ఏదో తెలియని పరిమళం వచ్చినట్టు నాకు అనిపించింది.

ఈ 19 ఏండ్లలో బాధ్యతలు, ఒత్తిడి, ఆనందం.. ఇలా ఎన్నో జ్ఞాపకాలున్నాయి. వాటన్నింటినీ నెమరువేసుకుంటుంటే ఎంతో బాగుంది. రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇంట్లో చెప్పగానే మా నాన్న అర్థం చేసుకున్నాడు. కానీ మా అమ్మ, నా భార్య మాత్రం ఏడ్చేశారు. జాతీయ జట్టు కోసం ప్రతి క్షణం కష్టపడ్డా'

ఢిల్లీ: రెండు దశాబ్దాల పాటు భారత ఫుట్‌బాల్ జట్టుకు కర్త, కర్మ, క్రియగా ఉన్న దిగ్గజం సునీల్ ఛెత్రి అంతర్జాతీయ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. బైచుంగ్ భుటియా వారసుడిగా జాతీయ జట్టులోకి వచ్చి 19 ఏండ్ల పాటు తనదైన ఆటతో మెప్పించిన ఛెత్రి ఫిఫా వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్‌లో భాగంగా జూన్ 6న కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో 'బ్లూ టైగర్స్' తరఫున ఆఖరి మ్యాచ్ (కువైట్‌తో) ఆడనున్నాడు. గురువారం తన సోషల్ మీడియా ఖాతాలలో ఓ వీడియో ద్వారా తన రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. 2002లో ఢిల్లీలోని సిటీ క్లబ్‌కు ఆడుతూ కోల్‌కతాకు చెందిన ప్రముఖ ఫుట్‌బాల్ క్లబ్ 'మోహన్ బగాన్' దృష్టిలో పడ్డ 17 ఏండ్ల ఈ బెంగాల్ స్ట్రైకర్.. 2002లో ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా అరంగేట్రం చేశాడు. 2005లో భారత్.. పాకిస్థాన్‌తో ఆడిన మ్యాచ్‌తో జాతీయ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ఛెత్రి అక్కడ్నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. భారత్ తరఫున 150కి పైగా మ్యాచ్‌లు ఆడిన అతడు 94 గోల్స్ కొట్టాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్



చరిత్రలో క్రిస్టియానో రొనాల్డో (128), మెస్సీ (106) తర్వాత యాక్టివ్ ప్లేయర్స్ జాబితాలో మూడో స్థానం (ఓవరాల్‌గా 4వ స్థానం) ఛెత్రిదే కావడం గమనార్హం.

### ఛెత్రి ఘనతలు:

భారత 'ఫుట్‌బాల్‌లో విరాట్ కోహ్లీ'గా అభిమానులు పిలుచుకునే ఛెత్రి.. 2007, 2009, 2012లలో బ్లూ టైగర్స్ నెహ్రూ కప్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. 2011, 2015, 2021, 2023లో శాఫ్ చాంపియన్‌షిప్ నెగ్గడంలో అతడిదే కీ రోల్. 2018, 2023లో ఛెత్రి సారథ్యంలోనే భారత జట్టు ఇంటర్ కాంటినెంటల్ కప్ గెలిచింది. 2018 నుంచి 2023 దాకా ఫిఫా ర్యాంకింగ్స్‌లో బ్లూ టైగర్స్ టాప్-100లో నిలిచింది. 2012లో జాతీయ జట్టు పగ్గాలు అందుకున్న ఛెత్రి.. భారత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సారథిగా రికార్డులకెక్కాడు. దేశ అత్యున్నత పురస్కారం 'ఖేల్రత్న' అందుకున్న ఏకైక ఫుట్‌బాల్ ప్లేయర్ సునీల్ ఛెత్రినే కావడం విశేషం.

# స్టేడియంలో పాచి పట్టిన భోజనం.. ఆ క్రికెట్ సంఘంపై ఎఫ్ఐఆర్

ఐపీఎల్ పదిహేడో సీజన్ రంజుగా సాగుతోంది. ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్స్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగిస్తున్నాయి. అయితే.. అందరిలానే ఐపీఎల్ మ్యాచ్ చూసేందుకు వెళ్లిన ఓ అభిమానికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది.

అభిమాన క్రికెటర్ల ఆట చూసి మురిసిపోవాలనుకున్న అతడు ఏకంగా ఆస్పత్రి పాలయ్యాడు. దాంతో, కర్నాటక క్రికెట్ అసోసియేషన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అసలేం జరిగిందంటే..

చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మే 12న మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌కు చైతన్య అనే యువకుడు తన స్నేహితుడు గౌతమ్‌తో కలిసి వెళ్లాడు. మ్యాచ్ మధ్యలో అక్కడి ఖతర్ ఎయిర్‌వేస్ ఫ్యాన్స్ స్టాండ్‌లోని క్యాంటీన్‌లో గులాబ్ జామ్, పెరుగన్నం, ఇతరత్రా తిన్నాడు. ఆ కాసేపటికే చైతన్యకు కడుపు నొప్పి మొదలైంది.

అంతేకాదు స్టేడియంలో కూర్చున్నచోటనే చైతన్య ఉన్నట్టుండి కిందపడిపోయాడు. దాంతో, అప్రమత్తమైన మైదానంలోని సిబ్బంది అతడికి వెంటనే ప్రథమ చికిత్స అందించారు. ఆ తర్వాత చైతన్య ఓ




ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరాడు. అక్కడి డాక్టర్లు చైతన్యను ఫుడ్ పాయిజనింగ్ అయిందని తేల్చారు. క్యాంటీన్‌లో పాచి పట్టిన ఆహారపదార్థాలు సర్వ్ చేశారని, అందుకే చైతన్యకు కడుపు నొప్పి వచ్చిందని పోలీసులకు వివరించారు. డాక్టర్ల వాంగ్మూలంతో కబ్బన్ పార్క్ పోలీసులు కర్నాటక క్రికెట్ సంఘంతో పాటు ఆ క్యాంటీన్ యజామానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# వీడ్కోలు తర్వాత మాయమవుతా.. కోహ్లీ ప్లాన్ ఇదేనా..?

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో పరుగుల వరద పారిస్తున్నాడు. కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్ జతగా చితక్కొడుతూ జట్టుకు శుభారంభాలు ఇస్తున్నాడు.

అంతేనా ఫీల్డింగ్‌లో చిరుతను తలపిస్తూ కుర్రాళ్లలో జోష్ నింపుతున్నాడు. ఈ సీజన్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లతో అట్టడుగున ఉన్న ఆర్సీబీని ప్లే ఆఫ్స్ పోటీలోకి తెచ్చిన విరాట్ కోహ్లీ తన కెరీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. క్రికెటర్‌గా ఎన్నో రికార్డులు తన పేరిట రాసుకున్న విరాట్.. వీడ్కోలు తర్వాత ఏం చేస్తారు? అనే ప్రశ్నకు ఏం చెప్పాడో తెలుసా..? 'క్రీడారంగంలో ఉన్నందున మేము ఏదో రోజు కెరీర్ ముగించాల్సి వస్తుంది. ఆ తర్వాత ఏం చేయాలి? అనేదానిపై నేను వర్కవుట్ చేస్తున్నా. అయ్యో.. నేనది చేయలేకపోయానే అనే బాధతో మాత్రం ఆటకు వీడ్కోలు




పలకను. ఒక్కసారి ఆటకు గుడ్ బై చెప్పాక మీడియా అటెన్షన్‌కు దూరంగా ఉంటా. చెప్పాలంటే మీకు కొన్నాళ్లు కనిపించను' అని కోహ్లీ నవ్వుతూ అన్నాడు. బెంగళూరు ఫ్రాంచైజీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. పదిహేడో సీజన్‌లోనూ విరాట్ తన బ్యాట్ పవర్ చూపిస్తున్నాడు. ఈసారి తొలి శతకం నమోదు చేసిన కోహ్లీ.. నిలకడగా రాణిస్తూ ఆర్సీబీ వరుసగా ఐదు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అతడితో పాటు రజత్ పాటిదార్ సునామీలా చెలరేగుతుండడంతో బెంగళూరు అనూహ్యంగా ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. ఈ సీజన్‌లో విరాట్ 33 సిక్సర్లు బాదడమే కాకుండా 661 రన్స్‌తో ఆరెంజ్ క్యాప్ అట్టిపెట్టుకున్నాడు. అంతేకాదు అత్యధికంగా 89 బౌండరీలు కొట్టిన భారత క్రికెటర్‌గా కోహ్లీ నిలిచాడు. చివరిదైన లీగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను మే 18న ఆర్సీబీ ఢీ కొట్టనుంది.

# ఐపీఎల్ స్టార్‌కు రికార్డు ధర.. చరిత్ర తిరగరాసిన ఆల్‌రౌండర్

ఐపీఎల్‌లో అదరగొడుతున్న ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి చరిత్ర సృష్టించాడు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌లో ఈ లోకల్ బాయ్ రికార్డు ధర పికాడు.

మూడో సీజన్ వేలంలో నితీశ్ ఏకంగా రూ. 15.6 లక్షలు కొల్లగొట్టాడు. ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఇరగదీస్తున్ నితీశ్‌ను దక్కించుకునేందుకు ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. చివరకు గోదావరి టైటాన్స్ ఫ్రాంచైజీ భారీ ధర పెట్టి అతడిని సొంతం చేసుకుంది. దాంతో, ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌లో అత్యధిక ధరకు అమ్ముడైన ఆటగాడిగా నితీశ్ రికార్డు నెలకొల్పాడు. ఏపీఎల్‌లో కాస్ట్లీ ప్లేయర్‌గా నిలవడంతో ఈ యంగ్‌స్టర్ ఆనందం పట్టలేకపోయాడు. హెూటల్ గదిలో సహచర ఆటగాళ్లతో కలిసి తన సంతోషాన్ని పంచుకున్న వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

150 స్ట్రయిక్‌రేటుతో..

ఇంకేముంది పదిహేడే సీజన్ వేలంలో కావ్యా మారన్ బృందం నితీశ్‌ను రూ. 20 లక్షలకు కొనేసింది. మయాంక్ అగర్వాల్ గాయపడడంతో జట్టులోకి వచ్చిన నితీశ్ అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. మిడిలార్డర్‌లో దంచేందుకు నేనున్నాంటూ నిరూపించుకన్న నితీశ్ 150 స్ట్రయిక్‌రేటుతో 239 రన్స్ కొట్టాడు. బంతితోనూ చెలరేగి 3 వికెట్లు పడగొట్టాడు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**